ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 22-05- 2026 | సంపుటి: 17, సంచిక: 49, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## కార్మికులకు సీఎం

# శుభవార్త

## కార్మికుల కనీస వేతనాలు పెంపు




**నాలుగు విభాగాలుగా కార్మికుల విభజన**

**అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.12 వేల నుంచి రూ.16 వేలకు పెంపు..**

**సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.13 వేల నుంచి రూ.15 వేలకు పెంపు..**

**స్కిల్డ్ కార్మికులకు రూ.17 వేల నుంచి రూ.18 వేలు పెంచుతూ నిర్ణయం**

**జూన్ 1 నుంచి పెంచిన వేతనాలు అమల్లోకి రానున్నాయి**

హైదరాబాద్, మే 21 (ప్రజాకలం) : తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు శుభవార్త చెప్పింది. బీఆర్ఎస్ హయాంలో కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కార్మికులను నాలుగు రకాలుగా విభజించామని ముఖ్యమంత్రి వివరించారు. కార్మికులను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ గా విభజించామని తెలిపారు. కార్మికుల వేతనాలు నిర్ణయించేందుకు జోన్లను మూడు జోన్లుగా నిర్ణయించామని వెల్లడించారు.

తరువాయి 2లో...



హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా

# గోవధ

**– తెలంగాణలో గోవధపై మండిపడిన టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు..**

హైదరాబాద్, మే 21 (ప్రజాకలం) : తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## బఫర్ జోన్‌లో

# బరితెగింపు

## అంబర్పేట్ బిఆర్ఎస్ నాయకుని కబ్జా పర్వం

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ఓ పక్క సుందరీకరణ పనులు ఓ పక్క కబ్జాలు
- ఫిర్యాదు స్వీకరించడానికి జంకుతున్న అంబర్పేట్ తాహాషిల్దార్
- కలెక్టర్,హైడ్రా అధికారులకు ఫిర్యాదులు చేసిన కాంగ్రెస్ నాయకులు
- **బఫర్ జోన్లో కబ్జాకు పాల్పడుతున్న సయ్యద్ అఫ్రోజ్ పటేల్ అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**




హైద్రాబాద్ మే 21(ప్రజాకలం న్యూస్) ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు,నాళాలు,బఫర్ జోన్, ఎఫ్టిఎల్ భూములను తిరిగి కాపాడుతుంటె నగరం నడిబొడ్డున ఉన్న అంబర్పేట్ మూసి పరివాహక ప్రాంత పరిధిలోని బఫర్ జోన్ సర్వే నెంబర్ 25 భూమిలో బిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ అఫ్రోచ్ పటేల్ కబ్జాలకు పాల్పడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు బఫర్ జోన్ భూమిని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఉసాం ఉద్దీన్,మిర్జా అరీఫ్ బేగ్,

తరువాయి 2వ పేజీలో...

## ఎంజేపి బ్రాండింగ్

# క్రియేట్ చేయాలి

## విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి



**8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ చేయాలి**

**100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు**

**ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక**

**మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, మే 21 (ప్రజాకలం) : మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం లో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## మహిళల అణచివేతకు కుల,

# పితృస్వామ్య వ్యవస్థే కారణం

### కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్



హైదరాబాద్, మే 21 (ప్రజాకలం) : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

## ఇరాన్‌పై దాడి చేయాలా..

# శాంతి చర్చలా..?

**– ట్రంప్, నెతన్యాహు మధ్య విబేధాలు**



వాషింగ్టన్: ఇరాన్‌పై దాడి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య విబేధాలు వచ్చినట్లు కనిపిస్తోంది. తాజాగా ఇద్దరిమధ్యా జరిగిన ఫోన్ సంభాషణలో పరస్పరం విబేధించుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది. శాంతి చర్చలు ఎటూ తేలడం లేదు. ఈ నేపథ్యంలో మళ్లీ దాడి చేసే అంశాన్ని అమెరికా పరిశీలిస్తోంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇరాన్‌పై రాబోయే రోజుల్లో ఎలా వ్యవహరించాలి అనే అంశంపై ట్రంప్, నెతన్యాహు చర్చించారు. వారు ఇద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. అయితే, ఇరాన్‌తో వ్యవహరించాల్సిన అంశంలో ఇద్దరూ పరస్పర అభిప్రాయాల్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై త్వరగా యుద్ధాన్ని ప్రారంభించాలని నెతన్యాహు డిమాండ్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## పర్యాటక రంగానికి

# 'డిజిటల్' బూస్టర్!

## ఇన్ఫ్లుయెన్సర్లు పర్యాటక ప్రమోషన్ తో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలి

**డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై యువతకు చైతన్యం కల్పించాలి**

**త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం**

**ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు**

**'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు**



హైదరాబాద్, మే 21 (ప్రజాకలం) : "పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం" అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ప్లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్ఫ్లుయెన్సర్లు ఇచ్చిన

తరువాయి 2వ పేజీలో...

## సోలార్ ఎనర్జీ నిల్వ...

# సింగరేణికి సిరులు..

## మిగులు సోలార్ విద్యుత్కు విలువ తెచ్చిన సింగరేణి

**మిగులు సోలార్ విద్యుత్ను నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్**

**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు**

**నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు... బీఈఎస్ఎస్తో రూ.26 లక్షల ఆదా**

సింగరేణి భవన్, మే 21 (ప్రజాకలం) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ సత్ఫలితాన్ని ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కు సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే ఈ వ్యవస్థ సింగరేణికి ఆర్థిక లబ్ధి చేకూర్చుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి



సోలార్ ప్లాంట్కు అనుబంధంగా 1 మెగా వాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ నెలకొల్పడం జరిగింది. ఇందు కోసం రూ. 2.5 కోట్లను యాజమాన్యం వెచ్చించింది.

బీఈఎస్ఎస్ ఉపయోగం ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్తుకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణితో సహా పలు రాష్ట్ర

తరువాయి 2వ పేజీలో...

# కార్మికులకు సీఎం శుభవార్త

మొదటి పేజీ తరువాయి...

జోన్–1 కింద మున్సిపల్ కార్పొరేషన్లు ఉంటాయి. జోన్ –2 కింద మున్సిపాల్టీలు ఉంటాయి. జోన్ –3 కింద గ్రామీణ ప్రాంతాలు ఉంటాయి. జోన్–1లో అన్ స్కిల్డ్ కార్మికుల వేతనం 12,750 ఉంటే.. రూ. 16 వేలకు పెంచాం, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ. 13,592 ఉంటే రూ. 17 వేలకు పెంచాం, స్కిల్డ్ కార్మికులకు రూ. 13,772 ఉంటే రూ. 18,500, హైస్కిల్డ్ కార్మికులకు రూ. 14,607 ఉంటే రూ.20వేలకు పెంచామన్నారు. పెంచిన వేతనాలు జూన్ 1 నుంచి అమల్లోకి వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**ఏఐ వచ్చినా బ్లూకాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉండదు: రేవంత్ రెడ్డి**

ఏఐ వచ్చినా బ్లూకాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉండదని సీఎం స్పష్టం చేశారు. నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగాలకు ముప్పు ఉండదన్నారు. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించలేని చదువులు వ్యర్థం అన్నారు. నైపుణ్యాలు ఉన్నావారు కావాలని విదేశాలు మిమ్మల్ని సంప్రదిస్తున్నాయని తెలిపారు. నైపుణ్యాలు పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలు పెంచుకుంటే విదేశాల్లో రూ. 2 లక్షల వరకు వేతనం ఉంటుందని సూచించారు. నైపుణ్యాలు పెంచేందుకు ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ. 2 వేలు ఇస్తున్నామని చెప్పారు.

**బండి సంజయ్ అప్పగించలేదు..**

హైదరాబాద్: పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట్ల రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారు.

**కేసీఆర్ బయటకు రారా?**

కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతి స్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయ స్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుం చాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

**నాలుగు కేటగిరీలుగా..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్–1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్–2లో మున్సిపాలిటీలు, జోన్–3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీస వేతనం నిర్ణయించాం. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం.

సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంది.

**ఐటీ, అమెరికా ఆలోచనలు వద్దు..**

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలి.

**ధరలు రోజూ పెంచుతారా?**

ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు.

మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలి.

# మహిళల అణచివేతకు కుల, పితృస్వామ్య వ్యవస్థే కారణం

మొదటి పేజీ తరువాయి...

ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు.

**కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..**

నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని మీనాక్షి నటరాజన్ విమర్శిం చారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఫిర్యాదు నమోదవడంతో పలు ప్రశ్నలు ఎదురవుతున్నాయని తెలిపారు.

3 కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చిందని ప్రస్తావించారు. కుల సమూహం లో నష్టపోయేది మహిళలేనని పెరియార్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. బాలికల దుస్తు లు, పెంపకంపై విమర్శలు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పితృస్వామ్య సమాజ ంలో అబ్బాయిల హింసాత్మక ప్రవర్తనను సాధారణంగా చూస్తున్నారని అన్నారు.

**కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..**

కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనల కు స్థానం లేదని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు.

నీతి సూత్రాలు మాట్లాడేవారు ఇలాం టి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికా రు. వ్యక్తులపై నిందలు కాదని.. పితృస్వా మ్యంపై పోరాటమే అవసరమని వ్యాఖ్యానిం చారు. రాజకీయ పార్టీల్లో 'Safe Environment and Social Gender Justice Sensitization Committee' ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం తర్వాత ఇప్పుడు లింగ న్యాయం కోసం కూడా పోరా డాలని చెప్పుకొచ్చారు. లింగ న్యాయం వర్ధి ల్లాలని మీనాక్షి నటరాజన్ ఆకాంక్షించారు.

## సోలార్ ఎనర్జీ నిల్వ...

# సింగరేణికి సిరులు..

మొదటి పేజీ తరువాయి...

సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే 8 చోట్ల 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఓపెన్ యాక్సెస్ ప్లాంట్లుగా, మిగిలిన 98.50 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇన్ హౌజ్ ప్లాంట్లుగా గుర్తించి తెలంగాణ విద్యుత్ గ్రిడ్లలకు అనుసంధానం చేసింది. ఈ ఇన్ హౌజ్ ప్లాంట్ల విద్యుత్తును కూడా తెలంగాణ విద్యుత్ శాఖ గ్రిడ్లకు అనుసంధానం చేసినప్పటికీ విద్యుత్ ఒప్పందం ప్రకారం ఇక్కడ స్థానిక అవసరాలకు వాడగా మిగిలిన విద్యుత్తుకు మాత్రం తెలంగాణ డిస్కము ఎటువంటి చెల్లింపులు జరపదు. మిగులు విద్యుత్తును కేవలం ఉచితంగానే గ్రిడ్డుకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా ఇన్ హౌస్ ప్లాంట్ల నుండిరోజుకు వేలాది యూనిట్ల మిగులు విద్యుత్తును ఎటువంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా గ్రిడ్ కు సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఈ మిగులు విద్యుత్తును కూడా సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ ను మందమర్రి ప్లాంట్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది.

మందమర్రి లో గల 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ సమర్థంగా పనిచేస్తూ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా లలోని గనులకు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును అందిస్తోంది. అయితే స్థానిక విద్యుత్తు అవసరాలకు సరిపోగా ఇంకా కొంత విద్యుత్తు మిగిలిపోతుంది. ఈ నేపథ్యంలో మందమర్రి ప్లాంటు లో జనవరి నెలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీ సిస్టం ను సింగరేణి ఏర్పాటు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బిఈఎస్ఎస్ యూనిట్ స్థానిక అవసరాలకు వినియోగించగా ఇంకా మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసుకొని అవసరమైన సందర్భంలో వినియోగించుకుంది. తద్వారా సింగరేణి సంస్థకు రూ. 25,66,460 ఆర్థిక లబ్ధి చేకూరింది. ఒక మెగావాటు సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్ ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తును ఆదా చేయడం విశేషం.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బీఈఎస్ఎస్ విజయవంతం అవడంపై సింగరేణి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు.గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయులతోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 2026–27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అద్దె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లేన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి.. పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు. అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాల వారు కూడా మన విద్యా విధానం వచ్చి ఇక్కడ అధ్యయనం చేసేలా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు.ఫెయిల్ అయిన విద్యార్థులు తెలుగు లో సబ్జెక్ట్ లో ఎక్కువగా కనిపిస్తున్నారనీ తెలుగు లో ఫెయిల్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రతి స్కూల్ లో ర్యాంకర్ల ఫోటో లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలనీగ్రామాల్లో గురుకులాల్లో వచ్చిన మార్కులు ఫలితాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్మీడియట్ లో వచ్చిన ఫలితాలు మాదిరో స్రుముఖుజూఏవ్ లో ర్యాంకులు రావాలన్నారు.ప్రతి గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు.8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ ,కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ చేయించాలన్నారు.జిల్లాలో గురుకుల పాఠశాలలు విజిట్ చేస్తాంమని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ తప్పనిసరి చేసి ఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల సెక్రటరీ సైదులు, ఆర్సీవో లు ,ప్రిన్సిపల్ లు హాజరయ్యారు.

## పర్యాటక రంగానికి

# 'డిజిటల్' బూస్టర్!

మొదటి పేజీ తరువాయి...

సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగుపరుస్తామని చెప్పుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

పర్యాటకంతో ఉపాధి.. రాష్ట్రానికి ఆదాయం

పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు."మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు" అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు.

దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.

త్వరలో 'ప్రభాత భేరి'

ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు.

తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటండి

తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరఫున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు.

నూతన మెటా ఖాతా ఆవిష్కరణ

ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన మెటా ఖాతా, అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, హస్తకళలు, చేనేత, కలంకారీ కళా వైభవాన్ని ప్రతిబింబించే 'టైమ్‌లెస్ తెలంగాణ' వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, ఎండీ గౌతమి, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

మొదటి పేజీ తరువాయి...

గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సంద ర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# బఫర్ జోన్‌లో బరితెగింపు





మొదటి పేజీ తరువాయి...

షేక్ కరీంలు జిల్లా కలెక్టర్,హైడ్రా,స్థానిక రెవెన్యూ తాసిల్దార్ కు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅంబర్పేట్ మూసి పరవాహక ప్రాంతంలోని డంపింగ్ యార్డ్, ముస్లిం న్యూ గ్రేవి యార్డ్ ఎదురుగా గల సర్వే నెంబర్ 25 లో బఫర్ జోన్ భూమిని చెరబడుతున్న బిఆర్ఎస్ నాయకుడు అఫ్రోచ్ పటేల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేయడానికి వెలితే స్వీకరించడానికి అంబర్పేట్ తాహషిల్దార్ జంకుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఓ పక్క మూసి సుందరీకరణ పనులు చేపడు తుంటే బిఆర్ఎస్ నాయకుడు వారి అనుచరులు మాత్రం కబ్జాలకు తెగబడటం రాత్రికి రాత్రి మట్టి కుప్పలు పోసి చదును చేసి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మాణానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి పూతవేటు దూరంలో ఉన్న అధికారులు మాత్రం తక్షణమే స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే అనేక చెరువులు,కుంటలు, నాళాలు,ఎఫ్టీఎల్,బఫర్ జోన్ భూములు కబ్జాలకు గురైనట్టు వారు గుర్తు చేశారు. ధనార్జనే ధ్యేయంగా న్యూ గ్రేవియార్డ్ ను అడ్డుపెట్టుకొని బఫర్ జోన్ భూమిని కబ్జా చేస్తున్న బిఆర్ఎస్ నాయకుడు అఫ్రోజ్ పటేల్ పై భూ చట్టాలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఎండపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా పోటీలు

### క్రీడలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మారం సునీత-జలంధర్ రెడ్డి



ఎండపల్లి, మే 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం రోజున ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాలు మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణం లో ఘనంగా నిర్వ హించబడ్డాయి. ఈ కార్య క్రమం లో మండలంలోని మండల కేంద్రంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొని క్రీడా స్ఫూర్తినిచాటారు. ఈ సందర్భంగా చెస్, క్యారమ్, వాలీబాల్ పోటీలు నిర్వహించగా 25 సంవత్సరాల లోపు యువకు లు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఎండపల్లి మండల ఎంపీడీవో దొండ కృపాకర్, కో-ఆర్డినేటర్‌గా మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ ఎండపల్లి వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఎండపల్లి స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి క్రీడలను ప్రారంభించి యువ తను, విద్యార్థులను ఉత్సాహ పరిచారు. తదుపరి విజేతలుగా నిలిచిన క్రీడాకారుల ను అభి నందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడలు యువత లో నాయకత్వ లక్ష ణాలు, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం పెంపొందించడం లో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులు కావాలని సూచించారు. పోటీల లో విజేత లు గా నిలిచిన క్రీడా కారులను అభినందించి భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఇట్టి క్రీడలను ఎండపల్లి మండలం లోని ఎండపల్లి ఉన్నత పాఠశాల గుల్లకోట ఉన్నత పాఠశాల లో పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీమతి కృష్ణవేణి, భూమేష్ లు సమర్ధ వంతంగా నిర్వహించడం జరిగింది. దీంతో పాటు స్థానిక గ్రామ పంచాయితీ కార్యదర్శి కొమురయ్య ఏర్పాట్లను చేయటం జరిగిందని. ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ తెలిపారు.

## గంజాయి ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు
### - డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో
### - ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో

ధర్మపురి, మే 21 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగిత్యాల డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డి సూచనలతో, ధర్మపురి సీఐ ఎలపాటి రామ్



నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎస్సై + మహేష్, పోలీస్ సిబ్బంది ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయం తో గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిరోధక బృందం వారు ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి మండలం లోని ప్రధాన ప్రాంతాల లో విస్తృత ట్రెయిండ్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వ హిస్తున్న నేపథ్యంలో, ధర్మపురి పట్టణంలోని ప్రధాన కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు, అనుమానాస్పద ప్రాంతాల లో ప్రత్యేక చెకింగ్ లో భాగంగా ధర్మపురి లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువతకు ధర్మపురి ఎస్సై జి. మహేష్ ప్రత్యేక అవ గాహన కల్పించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆరోగ్యం తో పాటు కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. అలాంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం నిర్వహిస్తు న్నట్లు తెలిసిన వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని పోలీసులు హెచ్చరించారు.

## రైతులకు అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు

గొల్లపల్లి మే 21 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలో రైతులకు సబ్సిడి పై జనుము,జిలుగా విత్తనాలు అగ్రోస్ కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి కరుణ తెలిపారు.జీలుగ 30 కిలోలల బస్తా రూ. 2,452.50, జనుము 40 కిలోల బస్తా రూ. 3,110 రూపాయలు చెల్లించాలని కోరారు. బస్తాలు కావాల్సిన రైతులు నేటి నుండి రైతు వేదికలో రాయించుకొని తీసుకెళ్ళలని అన్నారు.



## సివిల్స్ ఉచిత శిక్షణకు జూన్ 14న ప్రవేశ పరీక్ష

### - జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

పెద్దపల్లి,మే 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

యూపీఎస్సీ-సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉచిత శిక్షణ కొరకు జూన్ 14న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్,హైదరాబాద్ మైనారిటీల సంక్షేమ శాఖ సంయుక్తంగా సివిల్స్-2027 పరీక్ష కోసం వంద మంది మైనారిటీ అభ్యర్థులకు ఈ ఉచిత కోచింగ్‌ను అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఇట్టి శిక్షణలో రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు,అన్ని రిజర్వ్ కేటగిరీలలో దివ్యాంగులకు 5 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్‌లోని స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు.అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షలకు మించకూడదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన, సాధారణ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.అర్హులైన అభ్యర్థులు మే 31 లోపు https://cet.cgg.gov.in/tmreis



వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఉచిత శిక్షణ కోసం నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్ జూన్ 14న ఉదయం10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో గల మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించబడుతుందని వివరించారు. ఇతర పూర్తి వివరాల కోసం www.cet.cgg.gov.in/tmreis వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా directormscccc telangana@ gmail.com ఈ-మెయిల్ ద్వారా,అలాగే పని దినాలలో 040-23236112 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు ఆ ప్రకటనలో తెలిపారు.

## అధికార పార్టీదే అక్రమ దందాలు దోపిడీ

### - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
### - ఎమ్మెల్యే అవినీతిపై గుడిలో ప్రమాణానికి దాసరి సై
### - రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు సినిమా చూపిస్తారు
### - ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ధ్వజం



పెద్దపల్లి,మే 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెద్దపల్లి నియోజకవర్గంలో మట్టి,ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతోందని,ఈ దందాల వెనుక స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు హస్తం ఉందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి మాట్లాడుతూ తనపై విజయరమణారావు అహంకారంతో,సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.అప్పన్నపేట సింగిల్ విండో భవన ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు కాజీపేటలో రైల్వే కేసుకు హాజరుకావాల్సి ఉండటంతో తాను త్వరగా బయలుదేరానే తప్ప,కొందరు ప్రచారం చేస్తున్నట్లు రైతులు గదమాయించి చెప్పులు వదిలేసి పారిపోయాననడం పూర్తిగా అబద్ధమని, మరుసటి రోజే మళ్లీ అదే గ్రామానికి ఒంటరిగా వెళ్లి మాట్లాడానని స్పష్టం చేశారు.వార్తా కథనాల ఆధారంగానే తాను ఈ అక్రమాలను ప్రజల ముందుకు తెస్తున్నానని చెప్తూ,నియోజకవర్గంలోని గుట్టలను,పెద్ద కల్వల చెరువు,ముత్తారం, సుల్తానాబాద్ చెరువులను ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వేస్తూ మట్టి దందాకు తెరలేపారని ఆరోపించారు.గ్రామాల్లో ఈ అక్రమ తవ్వకాలను అడ్డుకుంటున్న సామాన్య ప్రజలను జైల్లో పెడతామని అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని,ఎమ్మెల్యేకు ఈ దందాలతో సంబంధం లేకపోతే నియోజకవర్గంలో ఒక్క మట్టి లారీ కూడా తిరగకుండా వెంటనే బంద్ చేయించి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో స్థానిక అవసరాల కోసం ప్రజలు ఉచితంగా ఇసుకను వాడుకునేలా జీవో తెస్తే,నేడు ఎమ్మెల్యే అనుచరులు పిట్టల ఎల్లయ్య పల్లి,నారాయణపూర్,సుగ్లాంపల్లి పరిసర ప్రాంతాల్లో ఇసుకను డంప్ చేసి రాత్రికి రాత్రి పెద్ద లారీల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తూ కోట్లు గడిస్తున్నారని,ఈ అక్రమ ఇసుక లారీలను పట్టుకున్నందుకు ఒక ఎస్ఐని సైతం బదిలీ చేయించారని మండిపడ్డారు.అదేవిధంగా ప్రస్తుత యాసంగి వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,కొనుగోలు కేంద్రాలలో 40 కిలోల 650 గ్రాములకు మించి తూకం వేయవద్దనే నిబంధన ఉన్నప్పటికీ,రైతుల నుండి 41 నుండి 42.5 కిలోల వరకు అదనంగా జోకుతూ దొంగతనానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.నియోజకవర్గంలోని రైస్ మిల్లర్లలో 50 శాతం మంది ఎమ్మెల్యే బంధువులు,స్నేహితులు మరియు ఎన్నికల్లో ఆయనకు ఆర్థిక సహాయం చేసిన వారేనని,అందుకే లారీల కొరత సృష్టించి కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్న మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు.తాను గత పదేళ్ల పాలనలో ఇటుక బట్టీల యజమానుల వద్ద గానీ,రైస్ మిల్లర్ల వద్ద గానీ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని,ప్రస్తుత ఎమ్మెల్యేనే ప్రతి చోటా పైసలు తింటున్నారని,ఈ విషయమై తాను నియోజకవర్గంలోని ప్రతి ఊరి గుడిలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని,ఎమ్మెల్యే విజయరమణారావుకు దమ్ముంటే ప్రమాణానికి రావాలని సవాల్ విసిరారు.ఎమ్మెల్యే పదవి,అధికారం శాశ్వతం కాదని,ఇప్పటికే రెండున్నర ఏళ్లు గడిచిపోయాయని,రాబోయే ఎన్నికల్లో అహంకారంతో మాట్లాడుతున్న అధికార పార్టీకి ప్రజలు కచ్చితంగా సినిమా చూపిస్తారని దాసరి మనోహర్ రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్,మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్,మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్ యాదవ్,స్రవంతి మోహన్ రావు,మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,పిఏసిఎస్ మాజీ చైర్మన్ సందీప్ రావు,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, సర్పంచులు,గొడుగుల సతీష్,బోయిని శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు మోబిన్, పెంచాల శ్రీధర్,సరేష్,సలేంద్ర రాములు, బాబు,దేవయ్య,శ్రీనివాస్ రెడ్డి,గోపి, దయాకర్,అరుణ,కొండల్ రాజా,సమ్మయ్య, తిరుపతి రెడ్డి,ముత్యాల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,మే 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని చేపట్టి,అక్టోబర్ 1/2026 నాటికి ఓటర్ల తుది జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా,నిక్కచ్చిగా రూపొందించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,నిర్ణీత కాలపట్టికకు అనుగుణంగా ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే



వారందరినీ అర్హులుగా పరిగణిస్తూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన తాజా కాలపట్టికను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కాలపట్టిక ప్రకారం జూన్ 15 నుండి జూన్ 24 వరకు అధికారులకు శిక్షణ,అవసరమైన పత్రాల ముద్రణ జరుగుతుందని,జూన్ 25 నుండి జూలై 24 వరకు సంక్షిప్తంగా నెల రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తారని ఆయన వివరించారు. ఓటర్ల జాబితా సవరణ నియమావళి ప్రకారం జూలై 24 లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసి,జూలై 31న సవరించిన ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని తెలిపారు.ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణకు జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు గడువు ఉంటుందని, వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలన్నింటినీ సెప్టెంబర్ 28 లోగా పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ ప్రక్రియలన్నీ ముగిసిన తర్వాత అక్టోబర్ 1, 2026 న ఓటర్ల తుది జాబితాను అధికారికంగా విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.జిల్లాలోని ఎన్నికల నమోదు అధికారులు,సహాయ ఎన్నికల నమోదు అధికారులు, తహశీల్దార్లు ఈ కాలపట్టికను అత్యంత కచ్చితత్వంతో పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 25 నుండి ప్రారంభం కాబోయే ఇంటింటి సర్వేలో బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటినీ సందర్శించి అర్హులైన కొత్త ఓటర్ల నమోదు,తప్పుల సవరణ, మరియు మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టాలని సూచించారు.

కొత్త సాంకేతిక సమాచార విధానాలపై బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులకు తగిన శిక్షణ ఇవ్వాలని, అవసరమైన చోట కొత్త బూత్ స్థాయి అధికారులను నియమించాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని,కొత్తవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## టీఆర్ఎస్ జెండా పండుగ బాధ్యుడిగా కొమురయ్య యాదవ్

పెద్దపల్లి:మే21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జెండా పండుగ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్ నియమితులయ్యారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మే 20 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధిష్టానం ఈ నియామకం చేపట్టింది. ఈ క్రమంలోనే



రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు 119 శాసనసభ నియోజకవర్గాలకు రాష్ట్ర,జిల్లా స్థాయి పర్యవేక్షకులను,బాధ్యులను పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించగా,పెద్దపల్లి జిల్లా బాధ్యతలను సలేంద్ర కొమురయ్యకు అప్పగించారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు,తనకు సహకరించిన పార్టీ పెద్దలకు,నాయకులకు సలేంద్ర కొమురయ్య యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు ఇచ్చిన బాధ్యతలను పూర్తి శ్రద్ధతో నిర్వహిస్తూ,జిల్లాలోని పార్టీ నాయకులను,ఉద్యమకారులను కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో పార్టీ జెండా గద్దెలను విజయవంతంగా నిర్వహిస్తూ,జిల్లాలో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని కొమురయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసిబి ,ట్రాక్టర్లు పై కేసు నమోదు



గొల్లపల్లి మే 21 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారని జేసిబి ,పది ట్రాక్టర్ల ద్వారా మట్టితరలిస్తున్నారని చిల్వకోడూరు జపిఓ జగతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జేసిబి,ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై కృష్ణ సాగర్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ, మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా మట్టిహా తరలించినా, తరలించడానికి ప్రయత్నించినా వారి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గొల్లపల్లి మే 21 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ దేశ ఆధునీకరణకు, యువతకు సాంకేతిక



విప్లవాన్ని అందించడంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాలకు బలమైన పునాది వేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ సమగ్రాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వారి పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ బీమా సంతోష్, మండల అధ్యక్షులు రాపల్లె గంగన్న , జెల్ల అనిల్ యాదవ్, పురపాటి రాజిరెడ్డి ,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు దాసరి తిరుపతి , సర్పంచ్ లు ఈర్నాల రాజేశ్వర్ ,బుర్ర భూమయ్య, క్యాష గంగాధర్, మ్యాకస్వామి రామ్ రెడ్డి , గంగా చారి , నాయకులు సరసాని తిరుపతిరెడ్డి, పురంశెట్టి వెంకటేశం ,చిర్ర గంగాధర్ ,గురుజల బుచ్చిరెడ్డి ,కొండ వెంకటేష్ గౌడ్ ,చిర్ర దిలీప్, చెవులమద్ది గంగాధర్ ,జేరిపోతుల కొమురయ్య ,నక్క విజయ్ రేవెల్ల లింగయ్య ,పస్తం నారాయణ ,రెవెల్ల సాగర్ నేరెళ్ల మహేష్ ,శనిగారం మల్లేశం ,గడప రవి ,రమేష్ రెడ్డి చెవులమద్ది రమేష్ ఓర్సీ విజయ్ మద్దూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## దివంగత ప్రధాని రాజీవ్ కు ఘన నివాళి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే21 (ప్రజా కలం) దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మెట్ పల్లి కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు జటిలింగం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పొట్ట ప్రేమ్, బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోలి బాలయ్య, రైతు నాయకులు పూడుకారపు ఈశ్వర్ రెడ్డి, పూడి కారం గంగారెడ్డి, బాజిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది వంగ వేణు తదితరులు ఉన్నారు.



ప్రజా కలం
శుక్రవారం, మే 22, 2026

# మారుతోన్న బెంగాల్

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది. చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు. స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది. 15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది. 15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు.. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి. అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది. వాటిని అందకుండా టీఎంసీ కార్యకర్తలు తమ వద్ద ఉంచుకున్నారు. ఆ ఆధార్ కార్డులు మొత్తం బిజెపి కార్యకర్తలవి. పశ్చిమ బెంగాల్లో ఎలక్షన్ కమిషన్ సర్ అనే విధానాన్ని అవలంబించింది. అందులో ఆధార్ కార్డును కూడా స్వీకరించింది. ఆధార్ కార్డును అందకుండా చేసి బిజెపి కార్యకర్తల ఓట్లను దూరం చేయాలని మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తలు భావించారు. ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించిన తర్వాత.. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన అన్యాయం వెలుగులోకి వచ్చింది. అయితే ఇది కేవలం ఒక వార్డు పరిధిలోనే కాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని అక్కడి బిజెపి నాయకులు చెబుతున్నారు. ఆధార్ కార్డులను దగ్గర పెట్టుకొని బిజెపి కి ఓట్లు పడకుండా చేసేందుకు టీఎంసీ కార్యకర్తలు అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడ్డారు. చివరికి పోస్టల్ శాఖను కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆధార్ కార్డులను అందకుండా చేశారు.. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ మమతా బెనర్జీ పార్టీ కార్యకర్తల దుర్మార్గాలు సాగలేదు. చివరికి ప్రజాస్వామ్యంలో అణిచివేతకు అవకాశం లేదని బెంగాల్ ప్రజలు తీర్పు చెప్పాచివరికి బెంగాల్ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చికెన్ నెక్ రహదారి బిఎస్ఎఫ్ ఆధీనంలోకి వచ్చేసింది. తద్వారా ఇక్కడ కంచె నిర్మాణం వేగవంతం కానుంది. అంతేకాదు ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది.

# చోరీ కేసులో నిందితుని అరెస్ట్

## వివరాలు వెల్లడించిన సీఐ లక్ష్మీనారాయణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 21 (ప్రజా కలం) చోరీ ఘటనలో నిందితున్ని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్టు కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. కోరుట్ల సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఈ నెల 17న కోరుట్ల మండలం మాదాపూర్ కు చెందిన తమ్మిశెట్టి శ్రీను ఇంటిలో చోరీ చేసిన నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు శ్రీ లక్ష్మీ నారాయణ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం చేసిన ఫిర్యాదు మేరకు శ్రీను తన కుటుంబ సభ్యులతో వారి స్వగ్రామమైన ప్రకాశం జిల్లాకు పెళ్ళికి వెళ్లి తిరిగి 17న ఇంటికి వచ్చి చూసుకోగా తాను ఉంటున్న ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో దాచిపెట్టుకున్న రూ. 4 లక్షల రూపాయల డబ్బులు, 20 వేల రూపాయల సెల్ ఫోన్ ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకుని పోయారని ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు దర్యాప్తులో బాగంగా లక్ష్మీనారాయణ ఎస్సై కోరుట్ల చిరంజీవి, ఇద్దరు కానిస్టేబుల్ తో ఏర్పాటు చేసి దాదాపు 48 గంటల్లోనే నాగర్ కర్నూల్ వ్యక్తిగా గుర్తించి నిందితుని పట్టుకోవడం జరిగిందన్నారు.

నిందితుడు గతంలో ఫిర్యాదు తమ్మిశెట్టి శ్రీను దగ్గర పనిచేసిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు మైనర్ కాగా, తన స్నేహితుడు వారం రోజుల క్రితం బైకు కొన్నాడని తాను కూడా ఎలాగైనా బైక్ కొనాలని ఉద్దేశించుకుని జల్సాల కోసం బైకు కోసం ఈ దొంగతనం చేసినట్లుగా సిఐ తెలిపారు. నిందితుని పట్టుకొని అతని దగ్గర దొంగిలించిన డబ్బులతో కొన్న 1,65,000 వీలువైన బైక్ తర్వాత 1,80,000 నెట్ కాష్ ను ఒక సెల్ ఫోను స్వాధీనపరచుకొని నిందితుడిని జైలు కు పంపినట్లు వెల్లడించారు. చాకచక్యం గా పని చేసిన పురుషోత్తం, గట్టు శ్రీను లను డీఎస్పీ రాములు క్యాష్ రివార్డ్ తో అభినందించి, కేసును చెందించడంలో కష్టపడినా సిఐ లక్ష్మినారాయణ, ఎస్ ఐ చిరంజీవి ని అభినందిచారు

# మెట్ పల్లి డిగ్రీ కళాశాలలోనే చేరండి

## - కళాశాల ప్రిన్సిపల్ వెంకయ్య

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 21 (ప్రజా కలం) ఇంటర్మీడియట్ తో పాటు తత్సమాన అర్హత గల విద్యార్థులు తమ విద్యను నిరాటంకంగా కొనసాగించటానికి మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్య కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం "దోస్త్" అడ్మిషన్ల కోసం ప్రిన్సిపాల్ అధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, వొకేషనల్ కోర్సులు ఓపెన్ ఇంటర్ తో పాటు మధ్యలో విద్యను ఆపేసిన విద్యార్థులందరూ విధిగా తమ విద్యను కొనసాగించటానికి మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని సూచించారు. కళాశాలలో బీ. ఏ ; బీ.కాం కంప్యూటర్స్ కోర్సులు ఉన్నాయని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ కోర్సులు ఎంత దోహదపడతాయన్నారు. సివిల్ సర్వీస్ లతో పాటు గ్రూప్ వన్, గ్రూప్ టూ,గ్రూప్ త్రీ,గ్రూప్ ఫోర్ తదితర ఉద్యోగాల కోసం డిగ్రీ ఉత్తీర్ణత అవసరమని స్పష్టం చేశారు. పిల్లలున్న తల్లులు మాత్రం కళాశాలలో అడ్మిషన్ లు తీసుకొని, ఉత్తీర్ణులవుతున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ తొంటి దేవన్న మాట్లాడుతూ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,




విద్యార్థుల సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని అన్నారు. కళాశాల అకాడమీ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ మాట్లాడుతూ, కళాశాల వెంకటరావుపేటలో ఉందని, విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉందని గుర్తు చేశారు. మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ లో కామర్స్ హెచ్.ఓ.డి. ఏ.మనోజ్ కుమార్, కామర్స్ లెక్చరర్ అంజయ్యలు అడ్మిషన్ ల కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ ఈ.ఓ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి మండల పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి



ధర్మారం, మే 21 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం లో బీజేపి అధ్యక్షులు తీగుల్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యం లో ధర్మారం మండలం తాహసిల్దార్ కార్యా లయం లో రైతుల పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో సతీష్ రెడ్డి మాట్లాడుతూ వడ్లు కొనుగోలు కేంద్రాల లో తక్షణమే కాంటాలు, గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు, పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు, అకాల వర్షం వల్ల పంట తడవకుండా తార్పాలిన్ రైతులకు కనీసం వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు, ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే వారం రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయా లని, రైతు రోడ్డు ఎక్కి న తర్వాత స్పందించడం కాకుండా, రైతు రోడ్డు ఎక్కే పరిస్థితి రాకుండా చూడడమే నిజమైన పాలన అని బీజేపి స్పష్టం చేసింది, రాష్ట్రంలో నీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమ స్యలను వెంటనే పరిష్కరించాల ని లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని హెచ్చరించింది, ఈ కార్యక్రమం లో బీజేపి మండల పార్టీ అధ్యక్షులు తీగుల్ల సతీష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మేడ వేణి శ్రీనివాస్, బీజేపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం, మండల ఉపాధ్యక్షులు దేవి కొమరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి చెందు, చామనపల్లి వార్డు సభ్యులు మందపల్లి సాయిరాం, నాడెం మల్లేశం, వన్నెల బాల్ రెడ్డి, వేముల సుభాష్, కోటగిరి నర్సయ్య, శ్రీనివాస్ పుట్ట, బండారి మొగిలి మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

## - వర్ధంతి సందర్భంగా అయినవోలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



మే 21 ఐనవోలు :-(ప్రజాకలం ప్రతినిధి)

హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు బొమ్మినేని రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆధునిక భారత నిర్మాణంలో సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువతకు అవకాశాలు కల్పించడం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయినవోలు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పోలెపల్లి శంకర్ రెడ్డి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందన్నారు. దేశ ఐక్యత, సమగ్రాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

# మహాన్యూస్ చైర్మన్ వంశీకృష్ణ పై కేసు నమోదు చేయాలి

## - పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పర్వతగిరి స్వేరోస్



( వరంగల్/ పర్వతగిరి) మే 21, ప్రజాకలం ప్రతినిధి.

మాజీ ఐపీఎస్, అడిషనల్ డీజీపీ, గురుకులాల సెక్రటరీ స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఎదుర్కొనలేని కొందరీ ప్రోత్బలంతో కక్షపూరితంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమారులు మంచివారేనా..? అని పోల్ నిర్వహించిన మహా న్యూస్ చైర్మన్ వంశీ కృష్ణ పై కేసు నమోదు చేయాలని స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, అధికార ప్రతినిధి గారె జయరాజ్ మాట్లాడుతూ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన బురద జల్లే ప్రయత్నం చేయడం అంటే ఆకాశం పైన ఉమ్మి వేయడమే అని అన్నారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబం మహనీయుల ఆలోచన విధానాల్లో వారి అడుగుజాడల్లో నడిచే కుటుంబమని భూతద్దం పెట్టి వెతికిన చిన్న తప్పులు కూడా వారి జీవితాల్లో దొరకవు అని అన్నారు. చదువు ద్వారా మాత్రమే జీవితాలు మారుతాయి అని బలంగా నమ్మే కుటుంబం వారిది అని, చదువుకునే పేద విద్యార్థులకు నిరంతరం సహాయం అందించడమే వారి దృక్పదమని అన్నారు. వారి కుటుంబం గురించి తెలుసుకోవాలంటే వారి ద్వారా సహాయం పొందిన వేలాదిమంది పేద బిడ్డలను అడగండి అని హితవు పలికారు. ఇంకొకసారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబం జోలికి వస్తే గతంలో మహా న్యూస్ ఛానల్ పైన తీవ్ర నిరసన తెలిపినట్లుగా స్వేరోలు నిరసన తెలుపుతారని దాని తీవ్రతను తట్టుకోవడం మహా న్యూస్ యాజమాన్యం వల్ల కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ భద్రాద్రి జోనల్ నాయకులు జంగిలి యాకయ్య, పర్వతగిరి మండల నాయకులు విజయ్, దినేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్



( వరంగల్/ పర్వతగిరి ) మే 21, ప్రజాకలం ప్రతినిధి.

మండలంలోని పర్వతగిరి, కల్లెడ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్. పని చేస్తున్న కూలీల హాజరును తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ కూలీలతో మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో 250 మంది కూలీలు పని చేయాలని, రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నందున ఉదయం 6 గంటలకు పనులు మొదలు పెట్టి 10 గంటల వరకు పని చేయాలని, కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. పనిని నాణ్యతతో చేయాలని తెలిపారు. అలాగే పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, మంచినీరు, మెడికల్ కిట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, సాయిలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆశయాలే దేశాభివృద్ధికి మార్గదర్శకం

## -ఇల్లందలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

మే 21 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట) వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక భారత దిశగా నడిపించిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. ఐటీ రంగానికి పునాదులు వేసి టెలికమ్యూనికేషన్ విప్లవానికి శ్రీకారం చుట్టారని, యువత రాజకీయ సాధికారత కోసం ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారని గుర్తు చేశారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతానికి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ హోదా కల్పించారని, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. అలాగే 1986లో జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించి గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. నేడు దేశ అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా రాజీవ్ గాంధీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఈగ దామోదర్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నాంపెల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, దమ్మన్నపేట సర్పంచ్ దుబ్బ అంజయ్య, ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, తాళ్లపెల్లి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చాగంటి వెంకటయ్యకు ఘన నివాళి

**- దశదిన కర్మలో పాల్గొన్న మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



మే 21, ప్రజాకలం ప్రతినిధి: (హన్మకొండ /ఐనవోలు)

అయినవోలు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన చాగంటి వెంకటయ్య దిశదిన కర్మ కార్యక్రమంలో మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం వంశీ, ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్, నాయకులు చందర్ రెడ్డి, కొత్తూరి సునీల్, గడ్డం రమేష్, మాజీ ఉపసర్పంచ్ సతీష్, మాజీ ఎంపీటీసీ పుల్యాల జ్యోతి రాజిరెడ్డి, వెంకటయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండల ఎఫెక్ట్.. అప్రమత్తమే రక్షణ

**-మధ్యాహ్న వేళల్లో బయటకు రాకూడదు**

**-ప్రజలకు జాతీయ మానవ హక్కుల కమిటీ సూచన**



మే 21 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)

రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షులు మంద నరేష్, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ విజ్ఞప్తి చేశారు. ఉదయం నుంచే అధిక ఉష్ణోగ్రతలు,నమోదవుతున్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు రోజుకు తగినంత నీరు తాగడంతో పాటు పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బయటకు వెళ్లే సందర్భాల్లో గొడుగు, టోపీ, తేలికపాటి పత్తి దుస్తులు ధరించాలని తెలిపారు. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే పండ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

తలనొప్పి, నీరసం, వాంతులు, శరీరం అధికంగా వేడెక్కడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలని హెచ్చరించారు. అలాగే ఎండల ప్రభావంతో పశువులు, పక్షులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు నీటి తొట్టెలు ఏర్పాటు చేసి పక్షులకు తాగునీరు అందించాలని కోరారు. పక్షులను నీటి ఎద్దడి నుంచి కాపాడటం ద్వారా జీవరాశుల పట్ల మన బాధ్యతను చాటుకోవచ్చని తెలిపారు. "జాగ్రత్తగా ఉండండి... ఆరోగ్యంగా ఉండండి..." అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఎటపాక మండలంలో పలు సమస్యలపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎటపాక మండల బిజెపి నాయకులు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, మే 21:

ఎటపాక మండల బిజెపి అధ్యక్షుడు నలజాల. శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో బిజెపి ఎటపాక మండల నాయకులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు ని వారి కార్యాలయంలో గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నలజాల శ్యామ్ మండలంలోని ప్రజా సమస్యలపై చర్చించి వారికి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. అలాగే మండల అధ్యక్షులు నలజాల. శ్యాంప్రసాద్ చొరవతో నెల్లిపాక గ్రామంలో ఇంతవరకు అభివృద్ధికి నోచుకోని హరిజన గిరిజన వీధుల్లో సిసి రోడ్లు మరియు సిసి డ్రైన్లు వేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల ద్వారా వేసిన ఎస్టిమేషన్ (అంచనా వ్యయం నివేదిక) ను వారికి అందించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ చేసి మాట్లాడి నెల్లిపాక గ్రామంలో హరిజన గిరిజన వీధుల్లో తప్పనిసరిగా సిసి రోడ్లు మరియు సిసి డ్రైన్లు వేయాలని కలెక్టర్ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ,అలాగే ఈ విషయంలో అవసరమైతే ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు వచ్చేలాగా కృషి చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు , ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతు కృషి చేస్తానని ఎటపాక బిజెపి మండల నాయకులకు శ్రీ సోమ. వీర్రాజు గారు హామీ ఇవ్వడం జరిగింది. ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందడంతో ప్రతీ చివరి వ్యక్తి వరకు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని అందజేయడమే బిజెపి పార్టీ ముఖ్య ఉద్దేశ్యం అని వారు ఘంటా పదంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి. రవికుమార్ (గాంధీ), ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షురాలు గంధం. జయమ్మ, మాగంటి. సాయి, చిచ్చుడి. సూరిబాబు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

**- చిత్రపటానికి నివాళులర్పించి, పండ్లు పంపిణీ చేసిన మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు**

( వరంగల్/ పర్వతగిరి) మే 21, ప్రజాకలం ప్రతినిధి

పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చెసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు. ఈ సందర్భంగా పిన్నింటి అనిల్ రావు మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతు ప్రపంచ దేశాలతో పోటీ పడేలా భారత దేశాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో దేశ యువతకు దారి చూపిన నాయకుడు దివంగత రాజీవ్ గాంధీ అని, దేశంలో టెలికాం యుగానికి నాంది పలికి, కంప్యూటర్, సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి భారత్‌ను 21వ శతాబ్దంలోకి ముందుకు నడిపించి మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటి వర్గలా కోసం యెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహా నాయకుడు



రాజీవ్ గాంధీ గారని, ఎన్నో విప్లవాత్మక మార్పులతో దేశ ప్రగతికి మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప దార్శినికుడు రాజీవ్ గాంధీ అని, దేశ ప్రగతి కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబనికి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు సైనికులుగా మారి రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయలాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిదురు శంకర్, గడిపెల్లి మహేందర్, దారమ్సోత్ తిరుపతి, గడుధుల రవి యాధవ్, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, దేవస్థాన డైరెక్టర్లు, ప్యాక్స్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు.. భూమి భవిష్యత్తును కాపాడండి

**- వరి కొయ్యలకు నిప్పుపెడితే నేల సారం నశిస్తుంది**

**- రైతులకు వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు సూచన**

మే 21 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారం దెబ్బతినడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ముఖ్యంగా వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే వరి కొయ్యలు, పత్తి కట్టెలు, మొక్కజొన్న అవశేషాలకు నిప్పుపెట్టే చర్యలను రైతులు పూర్తిగా నివారించాలని కోరారు. ప్రస్తుతం రైతులు యంత్రాలతో వరి పంటను కోస్తుండటంతో పొలాల్లో పెద్ద ఎత్తున వరి కొయ్యలు మిగిలిపోతున్నాయని తెలిపారు. కొంతమంది రైతులు పశుగ్రాసం కోసం వాటిని తీసుకెళ్తుండగా, మరికొందరు దున్నే సమయంలో ఇబ్బంది కలుగుతుందని భావించి తగలబెడుతున్నారని పేర్కొన్నారు. అయితే ఈ చర్యల వల్ల నేలలోని నత్రజని వంటి ముఖ్య పోషకాలు నశించడంతో పాటు, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు కూడా నశిస్తాయని వివరించారు. పంట అవశేషాలను



కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, మంటలు అదుపు తప్పి సమీప గ్రామాలకు వ్యాపించే ప్రమాదం కూడా ఉందన్నారు. దీంతో ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా పశువులకు అవసరమైన గడ్డి తగ్గిపోవడంతో పశు సంపదపై కూడా ప్రభావం పడుతుందని తెలిపారు. రైతులకు ఇది తక్కువ ఖర్చుతో త్వరగా పూర్తయ్యే మార్గంలా కనిపించినప్పటికీ, దీర్ఘకాలంలో భూమి ఉత్పాదకత తగ్గిపోవడానికి ఇదే ప్రధాన కారణమవుతుందని చెప్పారు. ఖరీఫ్, రబీ సీజన్ల అనంతరం కొత్త పంటల సాగుకు భూమిని సిద్ధం చేసే సమయంలో రైతులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పంట అవశేషాలను కాల్చకుండా, ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు రైతులకు విజ్ఞప్తి చేశారు.

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా**

# వృద్ధాశ్రమంలో చీరలు, పండ్లు పంపిణి





షాద్నగర్ మే 21 (ప్రజా కలం):ప్రతినిధి

షాద్నగర్ పట్టణంలోని నవోదయ సేవ సంఘం వృద్ధాశ్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రమాదేవి దంపతుల పెళ్లి రోజు సందర్బంగా షాద్ నగర్ బిజెపి నాయకులు సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని మహిళలకు ఉచితంగా చీరలు, పురుషులకు పంచెలు, అరటిపళ్ళు పంపిణీ చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసులు మాట్లాడుతూ, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుంటారని, సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. పేదలు, వృద్ధులు మరియు అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని ఆశీర్వదించారు. అలాగే వృద్ధులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారికి వివాహ వారోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ పట్ల చూపుతున్న సేవాభావానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీవీఆర్ అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ , లష్కర్ నాయక్, పసుల నర్సింహ్మా యాదవ్,చేగు సుధాకర్ అప్ప,హాజీపల్లి ఉపసర్పంచ్ గంగాధర్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్,కుడుముల బాల్ రాజ్, కిట్టు యాదవ్,క్యామ మహేష్,కుమ్మరి మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, వనం శ్రీనివాస్,గణేష్ నాయక్, ప్రశాంత్ గౌడ్, కావలి ఆంజనేయులు,చెవుల బాస్కర్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు..

# మద్యానికి బానిసై యువ మేస్త్రీ ఆత్మహత్య

**-భార్య దూరమవడంతో మనస్తాపం.. ఉరివేసుకుని ఆత్మహత్య**

రాయపర్తి, మే 21ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

మద్యానికి బానిసై కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువ మేస్త్రీ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాయపర్తి మండలంలోని కొలన్‌పల్లి గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొలన్‌పల్లి గ్రామానికి చెందిన వంగాల సంపత్ (30) మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. అతనికి భార్య వంగాల నగ్మతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సంపత్ కొంతకాలంగా మద్యానికి బానిసై, సంపాదించిన




డబ్బంతా మద్యం కోసం ఖర్చు చేస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కారణంగా కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండగా, భార్య నగ్మ పిల్లలను తీసుకుని తన పుట్టింటికి వెళ్లిపోయినట్లు సమాచారం. మద్యం సేవించడం మానేస్తేనే తిరిగి వస్తానని ఆమె స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో తీవ్ర మానసిక వేదనకు గురైన సంపత్, బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పక్కింటిలో నివసించే వంగాల పోచమ్మ ఇంటి కిటికీకి తాడు కట్టి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి వంగాల దుదయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కోనేరులో ముగ్గురు చిన్నారుల మృతి అత్యంత విషాదకరం

**- తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**

**- నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 21 (ప్రజా కలం): జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు స్నానం కోసం



వెళ్లి కోనేరులో పడి మృతి చెందిన ఘటనపై నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "ఈ ఘటన నిజంగా హృదయ విదారకమైనది. ఒకేసారి ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ఈ వార్త విన్న ప్రతి ఒక్కరూ కలత చెందారని, యావత్ జిల్లా ప్రజలను ఈ ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. చిన్నారుల తల్లిదండ్రుల బాధను మాటల్లో వర్ణించలేం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను" అని డాక్టర్ రఘు పేర్కొన్నారు. ఇటీవల వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో చిన్నారులు చెరువులు, కోనేరులు, కాలువలు, బావుల దగ్గరికి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో కలిసి తిరుగుతున్నారు అనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. "చిన్నారులు అమాయకులు. ఆటపాటలలో ప్రమాదాలను గుర్తించలేరు. కాబట్టి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల దగ్గర పిల్లలను ఒంటరిగా పంపించకూడదు. ప్రతి కుటుంబం జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి విషాద ఘటనలను నివారించవచ్చు" అని డాక్టర్ రఘు అన్నారు. ఈ ఘటన మళ్లీ జరగకుండా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఆయన కోరారు.

# ఎటపాక నూతన సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు




ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, మే 21: ఎటపాక సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన వి. కృష్ణను గురువారం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, వైస్ ఎంపీపీ దొంతి మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, రాష్ట్ర నాయకులు ముత్యా శ్రీనివాస్, నాయకులు పెనుబల్లి సాయి, బాచినేని మల్లేశ్వరరావు , చంద్ర రఘు,తదితరులు సీఐకి సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని కోరారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ మే21 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం, తూకం వేసిన ధాన్యం ఎంత ఉందో వాకబు చేశారు. తగినంత మంది హమాలీలు, లారీల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను

## సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ మే21 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మామడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) లో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని (సమ్మర్ క్యాంప్) జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో విద్యార్థినులకు నేర్పిస్తున్న వివిధ రకాల నైపుణ్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్ ల ద్వారా విద్యార్థులకు డాన్స్, పాటలు, యోగా, పెయింటింగ్, ఆటలు, కళలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారని, విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా ప్రయోగాత్మకంగా పాఠాలు బోధించారు. కేవలం పుస్తకాల్లోని చదువే కాకుండా, నిత్య జీవితంలో విషయాలను ఎలా అర్థం చేసుకోవాలో ఉదాహరణలతో వివరించారు. అనంతరం విద్యార్థినులకు కొన్ని ప్రశ్నలు వేసి, వారి విద్యా సామర్థ్యాలు, నైపుణ్యాలను పరీక్షించారు. బాలికలు ఉత్సాహంగా సమాధానాలు చెప్పడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి సెలవులను వృథా చేయకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా కొత్త విషయాలను నేర్చుకుని ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినుల భద్రత, వారికి అందుతున్న వసతులు, తాగునీరు మరియు భోజన సదుపాయాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మండల కేంద్రంలో అంగన్‌వాడీలో క్రేచే శిశువు సంరక్షణ కేంద్రం ఏర్పాటు

**- మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**- తల్లులకు అండగా శిశు సంరక్షణ శాఖ**

**- ముఖ్య అతిదిగా హాజరైన సర్పంచ్ కొమ్ము కృష్ణ ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్**

నందిగామ మే 21 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ గ్రామంలో పనులకు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు చిన్న



పిల్లల సంరక్షణ కోసం దిగులు చెందకూడవద్దని నందిగామ మండల కేంద్రంలో శిశువు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకోబడింది. నందిగామ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం (ఎస్బిఐ.ఫ) మొబైల్ క్రేచెస్ సంస్థ, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా క్రేచే శిశు సంరక్షణా కేంద్రం ఏర్పాటుపై తల్లులతో ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధి పనులకు వెళ్లే ముస్లిం, ఎస్సీ, బీసీ మరియు ఇతర సామాన్య కుటుంబాల తల్లులు తమ పసిపిల్లలను ఇంట్లో వదిలి వెళ్లలేక పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకే ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు ముఖ్యంగా 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న చిన్న పిల్లలను ఈ క్రేచే కేంద్రంలో చేర్చుకుంటారు తల్లులు ఉదయం పనులకు వెళ్లే సమయంలో పిల్లలను ఇక్కడ వదిలిపెడితే.. వారి ఆటపాటలు, పౌష్టికాహారం, నిద్ర మరియు ఆరోగ్య రక్షణ బాధ్యతలను ఈ కేంద్రం చూసుకుంటుంది. దీనివల్ల తల్లులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ పనులకు వెళ్లవచ్చని అవగాహన కల్పించారు ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ ఉదయ్ హాజరై క్రేచే కేంద్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశానికి నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ ముఖ్య అధ్యక్షులుగా వ్యవహరించారు గ్రామాల్లో ఇలాంటి ఆధునిక శిశు సంరక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల పేద కుటుంబాల మహిళల ఆర్థిక సాధికారతకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ కొమ్ము కృష్ణ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వి. నరసింహులు, చించెట్టి కృష్ణ గౌడ్, అగ్గి ప్రసాద్ గౌడ్, టి. జంగయ్య, ఎ. రమేష్, ఏటీఎం భగవంతు, అంగన్‌వాడీ అధ్యాపకురాలు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ మే21 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నేటి జిల్లా స్థాయి "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యకమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణపై, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేపటి రోజున కలెక్టరేట్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. సరిపడిన సీటింగ్ ఏర్పాటు చేయాలని వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని అన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే, రాబోయే రోజుల్లో చేయబోయే పనుల గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. వివిధ పథకాలు జిల్లా ప్రజలకు పొందిన లబ్ది వివరాలను వివరించాలన్నారు.

అనంతరం రేపటి కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, విద్యాశాఖ అధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిడబ్ల్యూఓ వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు నకిలీ వ్యాపారం..

## ఇప్పుడు ప్రభుత్వంపై కుట్ర.. జోగి రమేష్ ప్లాన్

తిరుపతి : ఏపీలో నకిలీ మద్యం తయారీకి సంబంధించిన ఛార్జ్ షీట్ దాఖలు చేసింది సిఐడి. ఏడాది కిందట చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీని మూలాలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఉన్నాయని.. అప్పట్లో నకిలీ మద్యంతో కోట్లాది రూపాయలు సంపాదించిన విషయం బయటపడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ నకిలీ మద్యం తయారీ జరిపి.. కూటమి ప్రభుత్వం పై రాజకీయ విమర్శలు వచ్చేలా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నకిలీ మద్యంతో కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. కూటమి వచ్చిన తర్వాత రాజకీయ కుట్రకు తెర లేపారు. అసలు ఈ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? ఎప్పటి నుంచి ఈ తతంగం ప్రారంభం అయింది? మొత్తం అంశాలను చార్జ్ షీట్ లో పొందుపరిచింది సిఐడి. ఈ కేసులో ప్రధాన నిందితులు అద్దేపల్లి జనార్దన్ రావు, జగన్మోహన్ రెడ్డి సోదరులు. వీరికి జోగి రమేష్ సోదరులతో మంచి సంబంధాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారుచేసి సరఫరా చేసేవారు అద్దేపల్లి సోదరులు. వారిపై ఎటువంటి కేసులు, అరెస్టులు జరగకుండా జోగి రమేష్ చూసుకునేవారు. వీరికి పరస్పర వ్యాపార ప్రయోజనాలు ఉండేవి. ప్రతి రెండు నెలలకు ఐదు లక్షల రూపాయల చొప్పున జోగి రమేష్ నుంచి వీరికి అందేది. వ్యాపారంలో వచ్చిన కోట్లాది రూపాయల లాభాలు తిరిగి జోగి రమేష్ సోదరులకు వెళ్ళేవి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో వీరి వ్యాపారం కోట్లలో జరిగింది. అద్దేపల్లి సోదరులతో పాటు జోగి రమేష్ సోదరులు బాగానే లాభపడ్డారు అనేది ఈ చార్జ్ షీట్ సారాంశం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం పాలసీని అక్రమాలమయంగా చూపించాలన్నది వీరి ప్రణాళిక. ఈ విషయంలో జోగి రమేష్ అద్దేపల్లి సోదరులను ప్రలోభ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే చాలా ప్రాంతాల్లో టెండర్లు దక్కించుకున్న వ్యాపారులకు నష్టాలు తప్పవు అన్న భయం వెంటాడింది ప్రారంభంలో. అలా తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి అనుచరులు కూడా అలానే బాధపడ్డారు. ఈ విషయం మద్యం వ్యాపారంలో ఆరితేరిన అద్దేపల్లి సోదరులకు అర్థం అయింది. అప్పుడే జోగి రమేష్ అద్దేపల్లి సోదరులను పిలిపించి తంబళ్లపల్లె ద్వారా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రణాళిక రూపొందించారు. అక్కడ నకిలీ మద్యం తయారీని ప్రోత్సహించారు. ఇందుకుగాను కొంత మొత్తాన్ని అందిస్తానని అద్దేపల్లి జనార్ధన్ రావుకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. నీ చేతికి మట్టి అంటకుండా చూస్తానని చెప్పడంతో.. తంబళ్లపల్లెలో నకిలీ మద్యం తయారు చేయించి జయ చంద్రారెడ్డి అనుచరుల మద్యం దుకాణాలకు అందించేలా ప్రణాళిక రూపొందించారు. ఇలా నకిలీ మద్యం తయారుచేసిన తరువాత జోగి రమేష్ ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో అద్దేపల్లి జనార్దన్ రావు విదేశాలకు వెళ్లిపోయారు. ఏమీ తెలియనట్టుగా జోగి రమేష్ ఈ నకిలీ మద్యాన్ని పట్టించి.. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో ఆందోళనలు చేయించారు.. అయితే జోగి రమేష్ నుంచి ఆశించిన స్థాయిలో సాయం రాకపోవడంతో అద్దేపల్లి జనార్దన్ రావు పోలీసులకు చిక్కిపోయారు. జరిగిందంతా చెప్పేసారు పోలీసులకు. ఇప్పుడు చార్జ్ షీట్లో అదే విషయాన్ని చెప్పింది సిఐడి..

# నేరాల నియంత్రణే లక్ష్యం

## ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు!

ప్రకాశం : చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, నేరస్థులను గుర్తించి పట్టుకోవడం, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు కీలక కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నేరాల నివారణలో భాగంగా పోలీసులు అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా ఉంచుతూ, అవసరమైతే వ్యక్తులను విచారించి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ముందుగానే అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు గస్తీ చర్యలను మరింత బలోపేతం చేశారు.

అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి జరిమానాలు విధిస్తూ, వారి ప్రాణ భద్రత కోసం హెల్మెట్ వినియోగం ఎంత ముఖ్యమో వివరిస్తున్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచిస్తున్నారు.

# క్యాబ్ సర్వీసుల్లో సరికొత్త విప్లవం..

**- కిలో మీటరుకు రూ. 8 మాత్రమే**



హైదరాబాద్ : ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలు భారత్‌లో రైడ్ హైలింగ్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న వేళ.. ఇప్పుడు వీటికి గట్టి పోటీ ఇచ్చేందుకు వియత్నాం ఎలక్ట్రిక్ వెహికిల్ మేకర్ విన్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంది. అతి త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు చూస్తోంది. ఇది భారత క్యాబ్ సర్వీసుల్లో పెను సంచలనాలు సృష్టిస్తుందని భావిస్తున్నారు. చాలా తక్కువ ధరల్లోనే ఎలక్ట్రిక్ క్యాబ్ సేవలు అందిస్తూ మార్కెట్‌ను షేక్ చేయాలని చూస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం క్యాబ్ సర్వీసుల్లో ఉన్నటువంటి ఓలా, ఉబర్ వంటి కంపెనీలు కిలోమీటరుకు సగటున రూ. 12 నుంచి రూ. 20 వరకు వసూలు చేస్తుండగా.. విన్‌ఫాస్ట్ కిలోమీటరుకు రూ. 8 తోనే సర్వీసుల్ని లాంఛ్ చేయాలని చూస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే ఇది చాలా తక్కువగా ఉండటంతో వినియోగదారుల్ని ఆకర్షించే అవకాశం ఉందని భావిస్తున్నారు. క్యాబ్ సర్వీసుల్ని భారీ ఎత్తున లాంఛ్ చేసేందుకు.. గ్రేటర్ నోయిడాలో సుమారు 1000 టర్కోయిజ్ (ఆకుపచ్చ- నీలం) కలర్ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌ను పార్క్ చేసి ఉంచారు. ప్రస్తుతం డ్రైవర్లను నియమించుకునే దశలో ఉంది. ఇక్కడ వారికి కూడా ఆకర్షించే జీతాలు ఆఫర్ చేస్తుండటం విశేషం. నెలకు రూ. 40 వేల ఫిక్స్‌డ్ శాలరీతో నియామకాల్ని చేపడుతోంది. దీంతో మరోవైపు ఈ ఉద్యోగాలపైనా ఆసక్తి పెరుగుతోంది. తొలి దశ సేవల్ని.. నోయిడా నుంచే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. విన్‌ఫాస్ట్ క్యాబ్ సర్వీస్ బుకింగ్ కోసం.. తన గ్రీన్ అండ్ స్మార్ట్ మొబిలిటీ ( సంస్థ యాప్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. ఈ జీఎస్ఎం సంస్థ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలతోనే కార్యకలాపాల్ని నిర్వహించనుంది. లైమో గ్రీన్ అనే ప్రీమియం ఎలక్ట్రిక్ ఓఖం ఇందులో కీలకంగా ఉంది. 3 వరుసల సీట్లతో ఉండే.. ఈ వెహికిల్ ప్రీమియం క్యాబ్ సెగ్మెంట్‌ను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. టెస్టింగ్ సమయంలో భారత రోడ్లపై ఈ వాహనం ఇప్పటికే దర్శనం ఇచ్చింది. విన్‌ఫాస్ట్ ఎఈ 5 ఎలక్ట్రిక్ క్రాసోవర్ కూడా క్యాబ్ సర్వీసుల్లో భాగం అవుతుందని భావిస్తున్నారు. ఇక్కడ విన్‌ఫాస్ట్ క్యాబ్ సర్వీసుల్లో కొత్త వ్యూహం రచిస్తోంది. వాహనాల తయారీ నుంచి క్యాబ్ సర్వీస్ వరకు మొత్తం నియంత్రణ వారి చేతుల్లోనే ఉండనుంది. ఇతర డ్రైవర్లు లేదా థర్డ్ పార్టీ యాప్స్‌పై ఆధారపడకుండా విన్‌ఫాస్ట్ వాహనాలనే.. వీరు నియమించిన డ్రైవర్ల తోనే కార్యకలాపాలు నిర్వహించనుంది. ఇటీవల బ్లూస్మార్ట్ క్యాబ్ సర్వీసులు నిలిచిపోవడంతో ఎలక్ట్రిక్ క్యాబ్ మార్కెట్లో ఏర్పడిన ఖాళీని.. భర్తీ చేయాలని విన్‌ఫాస్ట్ చూస్తోంది. భారత్ లో ఎలక్ట్రిక్ మొబిలిటీకి కేంద్రం ప్రోత్సాహకాలు అందిస్తుంది ఈ క్రమంలోనే తమిళనాడులో తయారీ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్న సంస్థ.. ఇప్పుడు క్యాబ్ సర్వీసులతో నేరుగా వినియోగదారుల మార్కెట్లోకి ఎంట్రీ ఇస్తోంది.

# అమెరికాను లైట్ తీసుకుంటున్న ఇండియా

న్యూఢిల్లీ : అమెరికా.. ఈ పేరు వింటేనే ఒకప్పుడు భారత దేశ పరిపాలకులు భయపడేవారు. అమెరికా నుంచి ఎవరైనా ప్రతినిధులు వస్తున్నారంటే అలర్ట్ అయిపోయేవారు. అమెరికా అధ్యక్షుడు గనుక ఇండియాలో పర్యటిస్తే.. దేవుడు భూమ్మీదకి వచ్చినట్టు భావించేవారు. సకల సౌకర్యాలు చేసేవారు. గొప్ప గొప్ప సత్కారాలు చేపట్టేవారు. అమెరికా చెప్పినట్టు వినేవారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే అమెరికా చేతిలో కీలు బొమ్మలాగా వ్యవహరించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అమెరికా చెప్పినట్టు వినడం కాదు కదా.. అమెరికా గట్టిగా హెచ్చరికలు చేసిన సరే వినిపించుకునే పరిస్థితి లేదు. అమెరికా ఏం చేసినా సరే నిశ్శబ్దంగా ఉండే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు ఇండియా మారిపోయింది. నయా ఇండియా గా అవతరించింది. భయపడే స్థాయి నుంచి నిలబడే స్థాయికి.. వణికే స్థాయి నుంచి ఎదురు చెప్పే స్థాయికి ఎదిగింది. అందువల్లే ఇండియా విషయంలో అమెరికా ఒకప్పటి మాదిరిగా ఉండడం లేదు. ఒకప్పటి స్థాయిలో బెదిరింపులకు పాల్పడటం లేదు. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో యుద్ధం జరుగుతోంది. పరిణమాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ దిగుమతి విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల భారత్ లాంటి అతిపెద్ద దిగుమతి దారు దేశానికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతోంది. దీనివల్ల దేశంలో ధరల స్థాయి నిరంతరం పెరుగుతోంది.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. పైగా చమురు కంపెనీలకు ప్రతిరోజు 750 కోట్ల వరకు నష్టం వస్తుంది. కొనుగోలు ధరలు పెరిగిపోవడం.. ఇతర ఖర్చులు అధికంగా కావడంతో కంపెనీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. అంతకుముందే కంపెనీలకు రోజుకు 1000 కోట్ల వరకు నష్టాలు వచ్చాయి. ఈనెల 15న లీటర్ పెట్రోల్, డీజిల్ మీద మూడు రూపాయలు చొప్పున పెంచడంతో.. కొంతవరకు నష్టాలు భర్తీ అయ్యాయి. క్రూడ్ ఆయిల్ విషయంలో భారత్ ముందుచూపుతో వ్యవహరించింది. రష్యా నుంచి గతంలో భారత్ ముడి చమురు కొనుగోలు చేసేది. ఇప్పుడు కూడా కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్ తో యుద్ధం వల్ల రష్యా నుంచి ముడి చమురు భారత్ కొనుగోలు చేయడాన్ని అమెరికా ప్రశ్నించింది.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన భద్రాచలం పోలీసులు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, మే 21:

భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ SI పి.శ్యాం ప్రసాద్ పోలీస్ సిబ్బందితో ఊరు చివరన ఉన్న కొల్లుగూడెం వెళ్ళు ర్యాంప్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా కూనవరం రోడ్ వైపు నుండి భద్రాచలం వైపుగా వస్తున్న ఒక మోటార్ సైకిల్ పై భద్రాచలంకు చెందిన మురళీకృష్ణ మరియు దుమ్ముగూడెం మండలానికి చెందిన గుండి వంశీకృష్ణ , తెల్లం ముఖేష్ వారు ఒడిస్సా లోని విక్రమ్ , శంకర్ అను వ్యక్తుల వద్ద నుండి ప్రభుత్వ నిషేదిత




గంజాయిని కొనుక్కొని భద్రాచలంకు తీసుకొని వస్తుండగా వారిని పట్టుకోగా, 2 ప్యాకెట్లలో 12.928 కేజీల బరువు గల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ 6,46,400/- చేస్తుందని నిర్ధారించారు.... దానిని పంచనామా ద్వారా ఇట్టి గంజాయిని మరియు ఒక మోటార్ సైకిల్ ను మరియు వారి వద్ద నుండి 2 మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి, పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వి.సతీష్ కేసు నమోదు చేయగా, దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్, భద్రాచలం ఇంచార్జ్ అయిన వెంకటప్పయ్య వారి ముగ్గురిని రిమాండ్ చేసి జైలుకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం డి ఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై మరియు గంజాయి త్రాగేవాళ్లపై, గంజాయి అక్రమ రవాణాకు సహాయం చేసిన వారి పై చట్టపరమయిన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు.

## ధర్మపురి పట్టణంలో లాడ్జ్ ల తనిఖీ లు చేపట్టిన పోలీసులు



ధర్మపురి, మే 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనల తో ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యం లో ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్, పోలీస్ సిబ్బంది తో కలిసి ధర్మపురి పట్టణ పరిధిలో ఉన్న అన్ని లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, రెంట్ రూమ్ ల తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు నిర్వాహకులు తప్పని సరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎస్సై జి మహేష్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులకు లేదా సరైన గుర్తింపు పత్రాలు (ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ లు) లేకుండా గదులు అద్దెకు ఇవ్వ కూడదని హెచ్చరించారు. ప్రతి లాడ్జిలో సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని వచ్చిన వ్యక్తుల పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే మహిళలు, కుటుంబాలు, సాధారణ ప్రజల భద్రత దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై మహేష్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా లాడ్జీలు నిర్వహించడం, ఐడి ప్రూఫ్ లేకుండా గదులు ఇవ్వడం, సీసీటీవీలు లేకపోవడం లేదా పోలీసు నిబంధనలు ఉల్లంఘించ డం వంటి చర్యలు చట్ట విరుద్ధ మని తెలిపారు. నిబంధనలు పాటించని లాడ్జీలపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్సై జి. మహేష్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా అను మానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ధర్మపురి ఎస్సై జి మహేష్ కోరారు.

## రాఘవపురం జోరుగా మట్టి తొలకలు

**చెరువును తవ్వి నల్లమట్టి తరలింపు**

**కన్నెత్తి చూడని రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు**

కోరుకొండ : మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా రాఘవపురం చెరువు నల్ల మట్టి తరలిస్తున్నారు . జెసిపిలతో చెరువుని తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. గత రెండు నెలలుగా అక్రమ మట్టి తరలింపులు జరుగుతున్నాయి. ఇంత అక్రమ మట్టి తరలించిపోతున్న ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కోస మెరుపు. తూతూ మంత్రంగా పరిమిషన్ లు తీసుకొని అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టి అమ్ముకుంటున్నారు. అక్రమంగా లక్షలు మట్టి అమ్ముకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడం గమనహారం. అక్రమ మట్టి తరలింపులు ఎనకాల బడా బాబులు హస్తం ఉన్నట్లు కూడా ప్రసారం జోరుగా సాగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మట్టి మాఫియా రెచ్చిపోతుందని గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. చెరువును చూస్తే అక్రమార్కులు కన్నేసి రైతుల పేరు మీద తూత్ మంత్రంగా పర్మిషన్ తెచ్చుకొని అక్రమంగా మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికార పార్టీ యంత్రాంగం మాట పక్కన పెడితే ప్రతిపక్షం కూడా నోరు ఎత్తకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారుల స్పందించి రాఘవపురం. చెరువు తవ్వి అక్రమంగా నల్ల మట్టి తరలిస్తున్న వారు పైన చర్యలు తీసుకుని అక్రమ మట్టి అడ్డుకట్టు వేయాలని పరువురు కోరుతున్నారు.

# జెన్ జీ కోసం పాపులేషన్ పాలసీ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పాపులేషన్ పాలసీ ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు, విమర్శలకు కేంద్రబిందువుగా మారింది. జనాభా నియంత్రణ నుంచి జనాభా పెంపు వైపు ఆయన తీసుకున్న ఈ యూ-టర్న్ వెనుక బలమైన ఆర్థిక కారణాలు ఉన్నప్పటికీ, సామాజికంగా మాత్రం అది తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. రాజకీయంగా తక్షణ లాభం లేని, పైగా వివాదాస్పదమైన ఈ అంశాన్ని ఆయన పదే పదే ప్రస్తావిస్తూ విమర్శలకు గురవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జననాల రేటు ప్రమాదకరంగా పడిపోతోందని, ఇదే కొనసాగితే భవిష్యత్తులో పనిచేసే యువత కరువై, రాష్ట్రం వృద్ధాశ్రమంగా మారుతుందన్నది ఆయన ప్రధాన ఆందోళన. జపాన్, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాలు ఇప్పుడు ఎదుర్కొంటున్న జనాభా సంక్షోభాన్ని ఉదాహరణగా చూపుతూ ఆయన మేల్కొలుపు పలుకుతున్నారు. అయితే, ఈ పిలుపునకు రాజకీయ వర్గాల నుంచి కంటే సామాజిక వర్గాల నుంచే గట్టి సెగ తగులుతోంది. చంద్రబాబు ప్రతిపాదించిన నగదు ప్రోత్సాహకాలు 3వ బిడ్డకు రూ.30 వేలు, 4వ బిడ్డకు రూ.40 వేలు ఫెమినిస్టులు , మహిళా సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. కేవలం డబ్బు ఆశ చూపి మహిళల శరీరాలను జనాభా ఉత్పత్తి యంత్రాలు గా మార్చాలని చూడటం అప్రజాస్వామికమని వారు వాదిస్తున్నారు. పిల్లల్ని కనాలా వద్దా అన్నది దంపతుల వ్యక్తిగత నిర్ణయమని, అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరైనది కాదని మండిపడుతున్నారు. ముఖ్యంగా గర్భధారణ, ప్రసవం వల్ల మహిళల ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని ఆర్థిక ప్రోత్సాహకాలతో తూచలేమని వారు స్పష్టం చేస్తున్నారు.నేటి తరం యువ దంపతులు పిల్లల విషయంలో చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఆకాశాన్నంటుతున్న విద్యా, వైద్య ఖర్చుల దృష్ట్యా ఒకరిని పెంచడమే భారంగా భావిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.30 వేలు ఒక నెల పాలకు, డైపర్లకు కూడా సరిపోవు.. మరి ఆ బిడ్డ 20 ఏళ్లు పెరిగి పెద్దయ్యే వరకు అయ్యే లక్షల రూపాయల ఖర్చు ఎవరు భరిస్తారు అన్నది సామాన్యుల నుంచి వస్తున్న సూటి ప్రశ్న. ఈ ఆర్థిక వాస్తవాలను విస్మరించి కేవలం జనాభా సంతులనం కోసం పిల్లల్ని కనమనడం క్షేత్రస్థాయిలో ట్రోలింగ్‌కు దారితీస్తోంది.రాజకీయ నాయకులు సాధారణంగా తక్షణ ఓట్లు రాల్చే పథకాల గురించి మాట్లాడతారు. కానీ చంద్రబాబు ప్రతిపాదించిన ఈ జనాభా విధానం వల్ల ఆయనకు వచ్చే తక్షణ రాజకీయ లాభం సున్నా. పైగా, ఇది తీవ్రమైన



విమర్శలకు, ట్రోలింగ్‌కు దారితీస్తోంది. అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గడం లేదు. చంద్రబాబు వాదనను బలపరిచే వారు కూడా లేకపోలేదు. యువత లేని దేశం మనుగడ సాగించలేదు అన్నది ఆర్థిక నిపుణుల మాట. ఒకప్పుడు జనాభాను భారంగా చూసిన మనం, ఇప్పుడు డెమోగ్రాఫిక్ డివిడెండ్ గురించి మాట్లాడుకుంటున్నాం. చంద్రబాబు సూచనలు ఈరోజు వినడానికి వింతగా ఉన్నా, మరో రెండు దశాబ్దాల తర్వాత అప్పుడు పుట్టిన పిల్లలు లేకపోతే రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీస్తుందన్నది ఆయన సిద్ధాంతం. అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు అనుభవిస్తున్న చేదు అనుభవాలే ఆయనకు ప్రేరణ.కేవలం పిల్లల్ని కనమని చెప్పడం కంటే, వారి పెంపకానికి అవసరమైన సామాజిక రక్షణ వ్యవస్థను ప్రభుత్వం నిర్మించాల్సిన అవసరం ఉంది. ఉచిత విద్య, మెరుగైన వైద్యం, తల్లులకు ఉద్యోగ భద్రతవంటి అంశాలపై హామీ ఇవ్వకుండా కేవలంనగదుప్రోత్సాహకాలు ఇవ్వడం వల్ల ఫలితం ఉండదు.అలాగే, ప్రస్తుత యువతకు ఉన్న ఆర్థిక ఆందోళనల ను ప్రభుత్వం గౌరవించాలి.రాజకీయంగా లాభం లేకపోయినా,వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతింటున్నా చంద్రబాబు ఈ అంశాన్ని వదలడం లేదు. ఇప్పుడు వస్తున్న ట్రోల్స్ తాత్కాలికమే కావొచ్చు, కానీ ఆయన చెప్పిన జనాభా సంక్షోభం నిజమైతే మాత్రం భవిష్యత్తులో ఆయనను గొప్ప ముందుచూపున్న నాయకుడిగా చరిత్ర గుర్తిస్తుంది.

# ఎమ్మెల్యే నుంచి కేంద్రమంత్రి పదవికి...

విజయవాడ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాతుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాల్లో తలమునకలై ఉన్నప్పటికీ తన కార్యాలయంలో ఎప్పుడూ సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. వారంలో రెండు రోజుల పాటు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి బీజేపీలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గానికే పరిమితమయినా ఏ మాత్రం ఇబ్బంది పడకుండా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు.టీడీపీలో ఉన్న సమయంలో రాజ్యసభ సభ్యుడిగానూ, కేంద్ర మంత్రిగానూ పనిచేసిన సుజనా చౌదరి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నా సర్దుకుపోతున్నారు. భవిష్యత్ తనకు అనుకూలంగా మారుతుందని లెక్కలు వేస్తున్నారు. ఎలాంటి వివాదాల జోలికి పోవడం లేదు. రాష్ట్రంలో జరిగే రాజకీయ పరిణామాల పట్ల కూడా ఆయన వ్యాఖ్యానించడం లేదు. ఇటు టీడీపీకి అనుకూలంగా కానీ, అటు వైసీపీకి వ్యతిరేకంగా గాని ఎలాంటి ప్రకటనలు చేయకుండా సుజనా చౌదరి కొత్త పాలిటిక్స్ ను మొదలుపెట్టారంటున్నారు. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది దక్కలేదు. కానీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని మాత్రం వదలకుండా పట్టుకుని తిరుగుతున్నారురాజకీయాల్లో వేగంగా, ఆవేశంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని సుజనా చౌదరికి తెలుసు. అందుకే సమయం కోసం వెయిట్ చేస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తొలిసారి బీజేపీ గెలిచింది. టీడీపీ ఎప్పుడూ ఇక్కడ గెలవలేదు. టీడీపీ అస్సలు గెలవని చోట విజయం సాధించిన సుజనా చౌదరి ఈసారి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? లేక విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. కృష్ణా జిల్లాకు చెందిన సుజనా చౌదరికి టీడీపీలోని అన్ని నియోజకవర్గాల నేతలతో ఇప్పటికీ సత్సంబంధాలున్నాయి. పొత్తులో భాగంగా ఈసారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని తీసుకుంటే తాను కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లవచ్చని సుజనా చౌదరి ఆలోచనలో ఉన్నారట. అందుకే సమయం కోసం సుజనా వెయిట్ చేస్తున్నారంటున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

# చింతకాయల విజయ్ కు బిగ్ టెస్ట్..!

శ్రీకాకుళం : ఒకవైపు రాజ్యసభ సీటు వరిస్తోంది. మరోవైపు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆశలు కూడా రేకెత్తుతున్నాయి. ఈ క్రమంలో యువ నాయకుడు.. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ ఏ నిర్ణయం తీసుకోవాలని విషయంపై తర్జనభర్జనలు పడుతున్నట్టు తెలుగుదేశంలో టాక్ బలంగా వినిపిస్తోంది. గత కొన్నాళ్లుగా ఆయనకు రాజ్యసభ స్థానం దక్కుతుందన్న ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి గత ఎన్నికల్లోనే అనకాపల్లి నుంచి పార్లమెంటుకు పోటీ చేయాలని అనుకున్నారు.. పొత్తులో కుదరకపోవడంతో నర్సీపట్నం నుంచి అసెంబ్లీకి అయినా పోటీ చేద్దాం అనుకున్నారు. రాజకీయ వాతావరణ నేపథ్యంలో అప్పట్లో సీఎం చంద్రబాబు చింతకాయల అయ్యన్నపాత్రుడు వైపే మొగ్గుచూపారు. దీంతో విజయ్‌కు అవకాశం రాలేదు. అయితే, పార్టీలో యాక్టివ్ గా ఉండడంతోపాటు యువ నాయకుడిగా ముఖ్యంగా లోకేష్ బృందంలో కూడా విజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయనను రాజ్యసభకు పంపిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం అయితే జరిగింది. ప్రస్తుతం కూడా అదే ప్రచారం జరుగుతోంది. త్వరలోనే నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. రెండు స్థానాలను టిడిపి తన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. దీంతో ఒకటి అయ్యన్నపాత్రుడు తనయుడికి ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. కానీ, మరోవైపు వచ్చే ఎన్నికల్లో విజయ్ నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని కూడా అంటున్నారు. మరి ఈ రెండిట్లో ఏది తీసుకుంటారు.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉంటారా.. లేకపోతే రాజ్యసభకు వెళ్తారా అనేదానిపై పార్టీలో గట్టిగా చర్చ మొదలైంది. విజయ్ రాజ్యసభకు కాకుండా వచ్చే ఎన్నికలకు ప్రిపేర్ చేసే వ్యూహం ఉందని పార్టీ సీనియర్ వర్గాలు చెబుతున్నాయి. యువ నాయకుడు, ఉత్సాహవంతుడు రాజ్యసభకు వెళ్లడం కన్నా వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేయడం ద్వారా మేలు జరుగుతుందని మెజారిటీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయంపై పార్టీ అధినేత కూడా సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. మొత్తంగా ఈ వ్యవహారం ప్రస్తుతం టిడిపిలోనూ రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిగా మారింది. అయితే ఇంత జరుగుతున్నా అయ్యన్నపాత్రుడు మాత్రం మౌనంగా ఉన్నారు. ఏం జరిగితే అదే జరుగుతుంది అన్నట్టుగా ఆయన చూస్తూ మౌనంగా పాటిస్తున్నారు. మరి వాస్తవానికి విజయ్ అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేయడమే మంచిది అన్న అభిప్రాయం స్థానికంగా వినిపిస్తుండడం గమనార్హం.

# మిత్రపక్షాల మధ్య సీట్ల లెక్కలు

విజయవాడ : వచ్చే నెల జరగనున్న నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అమితాసక్తిని రేకెత్తిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమికి అసెంబ్లీలో ఉన్న తిరుగులేని బలంతో, ఈ నాలుగు స్థానాలూ ఏకగ్రీవంగా కూటమి ఖాతాలోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. అందుకే అభ్యర్థుల ఎంపిక, మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలపై ఇప్పుడు చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యులు?ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, మరియు పరిమల్ నత్వానీల పదవీ కాలం జూన్ 21, 2026తో ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ నాలుగు స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న సుమారు 164 మంది ఎమ్మెల్యేల బలంతో, ఒక్కో స్థానానికి అవసరమైన కోటా ఓట్లు సులభంగా లభిస్తాయి. దీంతో విపక్ష వైఎస్సార్‌సీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కూడా లేని పరిస్థితి నెలకొంది.ఈ నాలుగు స్థానాల్లో సీట్ల పంపకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అగ్రనాయకత్వం మధ్య ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగినట్లు సమాచారం. అందుతున్న సంకేతాల ప్రకారం.. నాలుగు స్థానాల్లో రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ తన వద్దే ఉంచుకుని, ఒకటి జనసేన కు, మరొకటి బీజేపీ కి కేటాయించే అవకాశం ఉంది. జాతీయ రాజకీయాల్లో బీజేపీకి మద్దతుగా ఉండటంతో పాటు, రాష్ట్రంలో జనసేన త్యాగాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.బీజేపీకి కేటాయించే ఒక స్థానంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. తమిళనాడులో పార్టీని బలోపేతం చేసేందుకు, ఫైర్ బ్రాండ్ నేత కె. అన్నామలై ని ఏపీ నుంచి రాజ్యసభకు పంపాలని బీజేపీ హైకమాండ్ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను పార్లమెంటుకు పంపడం ద్వారా 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మైలేజీ వస్తుందని ఢిల్లీ పెద్దల వ్యూహం. ఒకవేళ అన్నామలై కాకపోతే, రాష్ట్రానికి చెందిన కీలక నేత లేదా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న ఎవరైనా ఒకరికి ఈ అవకాశం దక్కవచ్చు.

జనసేన పార్టీకి దక్కే ఒక సీటు కోసం పార్టీలో గట్టి పోటీ నెలకొంది. పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితులు లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది. పార్టీ కోసం ఆర్థికంగా , నైతికంగా అండగా నిలిచినందున ఆయనకు ఈ అవకాశం దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్ ఈ విషయంలో సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి దక్కే రెండు స్థానాల కోసం ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన సీనియర్ నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన వారు, కీలకమైన సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం పాటించాలని టీడీపీ యోచిస్తోంది.అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటంతో, వారు అభ్యర్థిని నిలబెట్టే సాహసం చేయడం లేదు. దీంతో కూటమి ప్రకటించే నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలే 99 శాతం ఉన్నాయి. వచ్చే నెలలో నోటిఫికేషన్ వెలువడగానే ఈ ఉత్కంఠకు తెరపడనుంది. మొత్తం మీద ఈ రాజ్యసభ ఎన్నికలు కూటమిలోని మూడు పార్టీల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఉండబోతున్నాయి.

# విశాఖ తూర్పులో టీడీపీ మార్క్ మార్పు

విశాఖపట్టణం : విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 2009లో ఏర్పాటు అయిన దగ్గర నుంచి వరసబెట్టి టీడీపీ గెలుస్తూ వస్తోంది. ఇప్పటికి నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే అన్ని సార్లూ టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా వెలగపూడి రామక్రిష్ణబాబు ఉన్నారు. ఆయన ఈసారితో ఏకంగా 20 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని పాలించిన నేతగా రికార్డు క్రియేట్ చేస్తున్నారు. విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు. అయితే ఆయనకు సామాజిక సమీకరణల కారణంగా మంత్రి పదవి అయితే దక్కలేదు. మరో వైపు చూస్తే ఆయన తన వారసుడిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంచారు. ఇదిలా ఉంటే ఈ మధ్య జరిగిన జిల్లా పార్టీ ఎమ్మెల్యేల సమీక్షా సమావేశంలో అధినేత చంద్రబాబు తూర్పు నియోజకవర్గాన్ని ఉద్దేశించి కొన్ని కీలకమైన కామెంట్స్ చేశారు. అవి ఇపుడు పార్టీలోనూ రాజకీయంగానూ చర్చగా ఉన్నాయని అంటున్నారు. వెలగపూడికి ఓపిక తగ్గింది అంటూ అధినాయకత్వం కామెంట్స్ చేసింది అని ప్రచారం సాగుతోంది. దాంతో పాటుగా తూర్పులో బలంగా ఉన్న సామాజిక వర్గం యాదవులను కూడా కలుపుకుని పోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది.దాంతో తూర్పు మీద హైకమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టిందని అర్థం అవుతోంది అని అంటున్నారు. ఈ మధ్య టీడీపీ రాష్ట్ర జాతీయ కమిటీల నియామకంలో తూర్పు నియోజకవర్గం నుంచి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కి కీలక పదవి దక్కింది. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నేత వెలగపూడికి అయితే ఏ పదవీ ఇవ్వలేదు. ఆయన వారసుడు కుమారుడు అయిన యువ నేతకు కూడా స్థానం కల్పించలేదు. దాంతో తూర్పు లో మార్పు ఖాయమా అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. ఇక ప్రణవ్ గోపాల్ అయితే మంత్రి నారా లోకేష్ టీం లో ఉన్నారని అంటున్నారు. అందుకే ఆయనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని కట్టబెట్టడమే కాకుండా మరోసారి కూడా పొడిగించి కొనసాగిస్తున్నారు అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు పార్టీలో కూడా కీలకం చేస్తున్నారు అంటే వచ్చే ఎన్నికల్లో తూర్పు అసెంబ్లీ నుంచి ఆయనని పోటీ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది.మరో వైపు తూర్పులో అత్యధిక శాతం బీసీలు ఉన్నారు. వారంతా తమకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతున్నారు. యాదవ సామాజిక వర్గం అయితే గాజువాకతో పాటు తూర్పు కూడా ఇవ్వాలని అపుడే సమ న్యాయం అవుతుందని వాదిస్తోంది. దాంతోనే యాదవులను కూడా కలుపుకుని పోవాలని హైకమాండ్ సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవేళ సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకుంటే యాదవుల నుంచి కూడా సమర్థులైన నాయకులు టీడీపీకి ఉన్నారని గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద చూస్తే 2029 లో సీట్లు కనుక పెరగకపోతే మాత్రం టీడీపీలో భారీ మార్పు ఉంటుందని అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి హవా సాగుతున్నప్పటికీ పార్టీదే అంతిమ నిర్ణయం కాబట్టి ఏమి జరుగుతుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

# వైసీసీలో కాపు నేతల యాక్టివ్

విజయవాడ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖామంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి. తాడిపత్రిలో సవాల్ చేస్తూ నిలిచారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ హడావిడి చేసేవారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. లిక్కర్ స్కాంతో ఎంతో కొంత వెనుకేసుకున్నారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే రెడ్డి సామాజిక వర్గమే సింహభాగం లబ్ధి పొందింది. అయితే ఇప్పుడు ఓటమి ఎదురు కావడంతో వారంతా సైలెంట్ అయ్యారు.రెడ్డి సామాజిక వర్గం వెళ్లిపోవడంతో కాపు సామాజిక వర్గంతో రాజకీయం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇది గ్రహించక కాపు నేతలు రెచ్చిపోతున్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్,బొత్స సత్యనారాయణ లాంటి వారితో రాజకీయాలు చేస్తున్నారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారితో మాట్లాడిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయిస్తున్నారు. వీరు సైతం జగన్ ఎంత చెబితే అంతా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని, పదవులను, ఆర్థిక ప్రయోజనాలను పంచుకున్న వారు మాత్రం ఇటువైపు చూడడం లేదు. అయితే ఇందులో జగన్ కుల ప్రయోజనం ఉంది. అది గ్రహించలేకపోతున్నారు వైసీపీలో ఉన్న కాపు నేతలు. తాము బాధితులుగా జగన్ చేతిలో మారిన వారు.. కాపులు అన్యాయానికి గురైపోతున్నారు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు.

**గెలుపు ధీమా...** ఏపీలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా భావిస్తోంది.. అయితే అది ఎలా? ఆ పార్టీకి తెలియాలి. ఎందుకంటే ఆ పార్టీ ప్రజా పోరాటాలు చేయడం లేదు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం లేదు. గట్టిగా ప్రశ్నించడం లేదు కూడా. పోనీ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతున్నారా అంటే అదీ లేదు. నిన్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. కానీ చాలా నియోజకవర్గాల్లో అసలు ఈ ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు. పెద్ద పెద్ద నేతలు అంతా ముఖం చాటేసారు. అయినా సరే అధికారంలోకి వచ్చేస్తాం అన్న ప్రకటనలు మాత్రం విపరీతంగా వినిపిస్తున్నాయి. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2014 నుంచి 2019 మధ్య ఒకే.. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 ఎన్నికలను టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలను విచ్చలవిడిగా అమలు చేసేసింది. అభివృద్ధిని వదిలేయడంతో ప్రజలు దానిని ఒక నిర్లక్ష్యంగా గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ప్రజలు ఎలా భావించి కూటమికి అధికారం కట్టబెట్టారో..అదే మాదిరిగా పాలన సాగుతోంది. ఒకవైపు కూటమిపాలనను పరిశీలిద్దాం.అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిపై విషం చిమ్ముతుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ. ఇంకోవైపు పోలవరం నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఐటీ హబ్ గా మారుతుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రాయలసీమకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల వేటనిషేధ భృతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్.. ఇలా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోంది. ఇన్ని జరిగాక కూడా తాము అధికారంలోకి వచ్చేస్తాం అంటూ పగటి కలలు కంటోంది వైయస్సార్ కాంగ్రెస్.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్యకు రావడం లేదు. వస్తేగిస్తే ఆ పార్టీ నేతల అరెస్టు సమయంలో పరామర్శలకు వస్తున్నారు. ప్రజా పోరాటాల్లో పాల్గొనడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పై ఉన్న కోపంతో అమరావతిని పడకేశారు.

# రాజకీయాల్లోకి మౌనిక..

కర్నూలు : నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి.మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం

# అమెరికాలో కిలో మామిడి రూ.1900

హైదరాబాద్ : మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కారణంగా భారత్ పై ప్రభావం పడుతోంది. ఈ తరుణంలో డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ పడిపోతుంది. దీంతో అమెరికాలోని కొన్ని వస్తువుల సేవలు భారతీయులకు ప్రియంగా మారాయి. కానీ ఈ సమయంలో భారత జాతీయ పండు అమెరికాలో సంచనలం సృష్టిస్తోంది. అక్కడివారు మామిడి పండ్లకు పడిపోయి ఎగబడి కొంటున్నారు. దీంతో భారత్ లోని మామిడి పండ్లు అమెరికాలో కిలో రూ. 1900 తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో కిలో మామిడికి రూ. 100 నుంచి రూ.200 ఉండగా.. అమెరికాలో డిమాండ్ ఎందుకు పెరిగింది? పూర్తి వివరాలు మీకోసం..భారతీయుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న మామిడి పండ్లు ఇప్పుడు అమెరికా మార్కెట్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తున్నాయి. ఒకప్పుడు అమెరికాలోని కొన్ని భారతీయ కిరాణా దుకాణాల్లో మాత్రమే కనిపించిన భారత మామిడిపండ్లు, ఇప్పుడు ప్రపంచ ప్రఖ్యాత రిటైల్ చైన్ స్టోర్లలో కూడా అందుబాటులోకి రావడం విశేషం. ముఖ్యంగా అమెరికాలో అతిపెద్ద హోల్‌సేల్ రిటైల్ సంస్థలలో ఒకటైన కాస్టోకు స్టోర్లలో భారత మామిడిపండ్లు విక్రయించడం భారత వ్యవసాయ రంగానికి పెద్ద గుర్తింపుగా భావిస్తున్నారు.అమెరికా మార్కెట్‌లో భారత మామిడిపండ్లకు పెరుగుతున్న డిమాండ్ చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. ముఖ్యంగా గుజరాత్‌కు చెందిన ప్రసిద్ధ కేసర్ మామిడిపండ్లు అక్కడ భారీ ధరలకు అమ్ముడవుతున్నాయి. కాస్ట్‌కో వెబ్‌సైట్‌లో ఒక కిలో కేసర్ మామిడి ధర సుమారు 20 డాలర్లుగా నమోదైంది. అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ. 1,900కు పైగా అవుతుంది. భారత్‌లో సాధారణంగా రూ. 100 నుంచి రూ. 200 వరకు అందుబాటులో ఉండే మామిడి పండ్లు విదేశాల్లో విలాసవంతమైన ఫలాలుగా మారిపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ విజయానికి వెనుక భారత దౌత్యపరమైన ప్రయత్నాలు కూడా కీలక పాత్ర పోషించాయి. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సుల్ జనరల్‌గా పనిచేస్తున్న ప్రకాష్ గుప్తా భారత మామిడిపండ్లను ప్రధాన అమెరికన్ రిటైల్ మార్కెట్లలో ప్రవేశపెట్టేందుకు ప్రత్యేక కృషి చేసినట్లు వెల్లడించారు. ఆయన దీనిని 'మామిడి దౌత్యం'గా అభివర్ణించడం ఆసక్తికరంగా మారింది.



భారతీయ ఉత్పత్తులకు అమెరికన్వినియోగదారుల్లో విశ్వాసం పెంచేందుకు ఏడాది కాలంగా నిరంతర ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు.భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద మామిడి ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. ప్రపంచ మొత్తం మామిడి ఉత్పత్తిలో దాదాపు 45 నుంచి 50 శాతం వరకు భారత్ నుంచే వస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. మహారాష్ట్రలో పండే అల్ఫోన్సో, గుజరాత్ కేసర్, ఆంధ్రప్రదేశ్ బంగినపల్లి, ఉత్తరప్రదేశ్ దసరి, లంగ్రా వంటి రకాల మామిడిపండ్లు అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించాయి. రుచి, సువాసన, తీపి కారణంగా భారత మామిడి పండ్లకు విదేశాల్లో భారీ ఆదరణ లభిస్తోంది.అమెరికాకు మామిడిపండ్ల ఎగుమతి అంత సులభమైన ప్రక్రియ కాదు. అక్కడి ఆహార భద్రతా ప్రమాణాలు చాలా కఠినంగా ఉంటాయి. పండ్లను ప్రత్యేక హాట్ వాటర్ ట్రీట్‌మెంట్, రేడియేషన్ ప్రాసెసింగ్ వంటి విధానాల ద్వారా శుద్ధి చేసిన తర్వాతే ఎగుమతికి అనుమతి ఇస్తారు. అలాగే పండ్లు చెడిపోకుండా కోల్డ్ చైన్ వ్యవస్థ ద్వారా వేగంగా రవాణా చేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియ ఖర్చుతో కూడుకున్నదే అయినా, పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఎగుమతిదారులు ముందుకు వస్తున్నారు.

# ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

## ధాన్యం తరలించేందుకు వాహనాలు,లోడింగ్,అన్ లోడింగ్ కు హమాలీల సంఖ్యను ఇంకా పెంచాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

రాజన్న సిరిసిల్ల : ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ,గోదాంల వినియోగం,తూకం వేసిన బస్తాల తరలింపు,వాహనాలు,హమాలీల సంఖ్య పెంపు,మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం,సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం,తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,పౌర సరఫరాల,సహకార శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ,మెప్మా,వ్యవసాయ,తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని,రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి,ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం,దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్,మిల్లులు,అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన,విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.

# పోలీసులు పట్టించుకొని ఉంటే మా అమ్మ ప్రాణాలు పోయేవి కావు

## దాడులు, వేధింపులు తట్టుకోలేక దళితురాలు చెన్నమ్మ ఆత్మహత్య
## నాలుగు రోజులుగా న్యాయం కోసం నిరీక్షణ
## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాక కూడా నిందితుల దౌర్జన్యం
## కొందుర్గు మండలం తంగెళ్లపల్లి గ్రామంలో ఘటన
## తన చావుకు కారణం వీరే అంటూ శుభలేఖ పై రాసి ఉరి వేసుకున్న వైనం

షాద్ నగర్ : ఏదైనా అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్ వెళితే న్యాయం జరుగుతుందని స్వాంతన చేకూరుతుందని ఆశిస్తాం.. బాధ్యతగల పోలీసులు ఫిర్యాదులు స్వీకరించాక వెంటనే సంఘటనను అర్థం చేసుకొని స్పందిస్తే ఎలాంటి ఘర్షణలు గొడవలు ఉండవు.. కానీ ఫిర్యాదుల విషయంలో సాగదీత ధోరణి బాధితుల ప్రాణం మీదకు తెస్తుందనడానికి ఈ సంఘటన ఒక నిదర్శనం. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం తంగెళ్లపల్లి గ్రామానికి చెందిన ఎద్దు చెన్నమ్మ అనే దళిత మహిళ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎద్దు సురేష్ ఎద్దు నరేష్ లక్ష్మమ్మ అనిత స్వరూపలు ఇటీవలే చెన్నమ్మపై దాడికి పాల్పడ్డారు. ఇంటి మీదికి వచ్చి దౌర్జన్యానికి పాల్పడుతూ.. నాన్న బూతులు తిడుతూ తీవ్రంగా అవమానించారు. దీనిపై చిన్నమ్మ అతని కుమారుడు ఎద్దు సందీప్ తో కలిసి మూడు రోజుల క్రితం కొందుర్గు పోలీస్



స్టేషన్ లో లిఖితపూర్వకంగా వారిపై ఫిర్యాదు చేసింది. అయితే పోలీసులు ఈ వ్యవహారంలో సరైన రీతిలో స్పందించలేదని చెన్నమ్మ కుమారుడు సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు ఇచ్చాక వారిని పిలిపిస్తే కూడా రాలేదని ఆ తర్వాత కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో ఏం చేయాలో తెలియక తమను రక్షించేవారు ఎవరని బాధపడుతూ తన తల్లి చెన్నమ్మ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని ఈ సమయంలో ఇంట్లో ఉన్న ఒక శుభలేఖ కార్డుపై దాడి చేసిన వారి పేర్లు రాసి ఉరివేసుకొని చనిపోయిందని కుమారుడు సందీప్ కన్నీరు మున్నీరుగా విలపించాడు.

# 25 వేల ఎకరాల అసైన్డ్ భూముల స్వాధీనం



హైదరాబాద్ : రాష్ట్రంలో అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సాగులో లేని సుమారు 25 వేల ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతోంది. రాష్ట్ర ప్రజలు, పారిశ్రామిక అవసరాల కోసం ఈ అసైన్డ్ భూములను సేకరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇక దశల వారీగా ఈ అసైన్డ్ భూముల సేకరణ ప్రక్రియ చేపట్టనుండగా.. ఇప్పటికే చర్యలు చేపట్టారు.తెలంగాణ పారిశ్రామిక, ప్రజా అవసరాల కోసం రాష్ట్రంలో సాగులో లేని సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. మరీ ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఈ అసైన్డ్ భూములను విడతల వారీగా స్వాధీనం చేసుకోనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సుమారు 5 వేల ఎకరాల అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియను మొదలుపెట్టగా.. అందులో దాదాపు 3 వేల ఎకరాలను పారిశ్రామిక అభివృద్ధి కోసం తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కి అప్పగించారు.టీజీఐఐసీతోపాటు.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), రైల్వే శాఖ సహా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు మౌలిక వసతుల కోసం, ఇతర ప్రజా అవసరాల కోసం భూములు కేటాయించాలని రెవెన్యూ శాఖను ఆయా సంస్థలు కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. హైదరాబాద్ చుట్టు పక్కల పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు టీజీఐఐసీ సంస్థ ఒక్కటే దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఎంకేపల్లిలో సుమారు 100 ఎకరాలను గోశాల కోసం కేటాయించగా.. పెద్దమంగళారం ప్రాంతంలో దాదాపు 300 ఎకరాలు.. సీతారాంపురం, దామరపల్లి, పెద్దవీడు ప్రాంతాల్లో మరో 500 ఎకరాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్న అధికారులు టీజీఐఐసీకి అప్పగించారు.రంగారెడ్డి జిల్లా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. భూమిలేని రైతులకు సుమారు 1.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కొన్ని దశాబ్దాల క్రితమే కేటాయించారు. అయితే.. హైదరాబాద్ సమీప ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో ఉన్న దాదాపు 25 వేల ఎకరాల ఈ అసైన్డ్ భూములు .. వ్యవసాయ అవసరాలకు ఉపయోగించకుండా ప్రస్తుతం ఖాళీగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు.. వాటిని తిరిగి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.భూమి లేని పేద రైతులు వ్యవసాయం చేసుకునేందుకు.. అసైన్డ్ భూములను కేవలం సాగు కోసం మాత్రమే కేటాయించారు. అయితే.. కొందరు అసైన్డ్ పట్టాలు కలిగి ఉన్న వారు.. ఈ భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లకు విక్రయిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అయితే అసైన్డ్ భూములను అమ్మడం, బదిలీ చేయడం చట్టపరంగా నిషేధం ఉంది. లబ్ధిదారుడు మరణిస్తే.. ఆ తర్వాతే అతని వారసులకు ఈ అసైన్డ్ భూములు బదిలీ అవుతాయి. తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) చట్టం-1977 ప్రకారం.. రూల్స్ అతిక్రమిస్తే.. ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఇప్పటివరకు సుమారు 3 వేల ఎకరాల అసైన్డ్ భూములు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించినట్లు తెలుస్తోందని సీనియర్ రెవెన్యూ అధికారి ఒకరు తెలిపారు.అసైన్డ్ భూములకు సంబంధించి.. అక్రమ లావాదేవీలు బయటికి వచ్చినప్పుడల్లా సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఉదాహరణకు తుక్కుగూడలో 5 ప్రాంతాల్లో విస్తరించి ఉన్న 24 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇదే తరహాలో మొయినాబాద్, శంకర్‌పల్లి, మహేశ్వరం, కందుకూరు మండలాలతో పాటు పెద్దవీడు, మద్దూరు, సోలిపేట్ వంటి గ్రామాల్లో కూడా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. టెక్నికల్‌గా చూస్తే అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులు పరిహారానికి అర్హులు కారు. అయినప్పటికీ ల్యాండ్ పూలింగ్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రయోజనాలు కల్పిస్తోంది.ఇక ఈ అసైన్డ్ భూములను అప్పగించే రైతులకు.. ప్రతీ ఎకరానికి సుమారు 800 చదరపు గజాల డెవలప్డ్ ప్లాట్లను ఇస్తున్నారు. బహిరంగ మార్కెట్ విలువ పరంగా చూస్తే ఇది అసలు భూమి కంటే ఎక్కువ విలువను కలిగి ఉంటుందని.. ఈ ప్లాట్లను చట్టబద్ధంగా అమ్ముకోవచ్చని రెవెన్యూ డివిజనల్ అధికారి ఒకరు వెల్లడించారు. అయితే ఇందులో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన కొందరు వ్యక్తులు కూడా అధికారుల నోటీసుల తర్వాత స్వచ్ఛందంగా భూములను అప్పగించేందుకు ముందుకు రావడం గమనార్హం. అలాంటివారిని ఆక్రమణదారులుగా పరిగణిస్తున్న అధికారులు.. భూసేకరణ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ వివాదాలను నివారించేందుకు వారికి సుమారు 300 చదరపు గజాల అభివృద్ధి చేసిన ప్లాట్లను అందిస్తున్నట్లు చెప్పారు.

# మౌలాలిలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు



మల్కాజిగిరి,మే 21(ప్రజా కలం ప్రతినిధి)

రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి కే శ్రీనివాస్,చంద్ర శేఖర్, జి ఎన్ వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్,సత్యమూర్తి, వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్,సంపత్ గౌడ్,బాబు సత్యనారాయణ, వెంకన్న, చుంకూ శ్రీనివాస్,మంద భాస్కర్, చందు,ఫరూక్ భాయ్,బ్రహ్మయ్య, రామక్రిష్ణ,షకీల్,చరణ్ జిత్ గౌడ్,సయ్యద్ మబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో గందరగోళం - ఐఐఐటీ జంక్షన్ ప్యాక్!

హైదరాబాద్ : హైదరాబాద్ నగరం ప్రస్తుతం ఒక భారీ నిర్మాణ ప్రాంగణంలా మారిపోయింది. ఎటు చూసినా తవ్వకాలు, ఫ్లైఓవర్లు, అండర్ పాసుల పనులతో ట్రాఫిక్ నరకం కనిపిస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ నుంచి మొదలుకొని నగరం నడిబొడ్డున ఉన్న కేబీఆర్ పార్క్ వరకు ప్రతిచోటా ఒకేసారి పనులు ప్రారంభించడంతో సమస్యలే కనిపిస్తున్నాయి. కొన్ని వారాలుగా నగరంలోని ప్రధాన కూడళ్లలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, ఉప్పల్ వంటి ప్రాంతాల్లో ప్రయాణం అంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. ప్రభుత్వం ఒకేసారి డజనుకు పైగా ప్రాజెక్టులను ప్రారంభించడం, సరైన ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయకపోవడం వల్ల నగరవాసులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అధికారులు తమ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలన్న తొందరలో సామాన్యుల సౌకర్యాన్ని విస్మరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నగరానికి గుండెకాయ వంటి గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్, అండర్ పాస్ పనులు ఏప్రిల్ నుంచి ఊపందుకున్నాయి. ఈ పనుల కారణంగా దాదాపు ఏడాది పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు ప్రకటించారు. దీనివల్ల గచ్చిబౌలి స్టేడియం నుంచి విప్రో జంక్షన్ వరకు వెళ్లే దారిలో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఐటీ ఉద్యోగులు ఆఫీసులకు చేరుకోవాలంటే అదనంగా గంట సమయం కేటాయించాల్సి వస్తోంది. ప్రత్యామ్నాయంగా సూచించిన నానక్రామ్‌గూడ, గోపనపల్లి మార్గాలు కూడా ఇరుగ్గా ఉండటంతో అక్కడ కూడా పరిస్థితి దారుణంగా మారింది.నగరం మధ్యలో ఉన్న ఏకైక గ్రీన్ లంగ్ కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే, దీని కోసం వందలాది చెట్లను నరకడాన్ని పర్యావరణ ప్రేమికులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎకో సెన్సిటివ్ జోన్‌లో చెట్ల నరికివేతను తక్షణమే ఆపాలని స్టే ఇచ్చింది. దీనివల్ల ఇక్కడ పనులు తాత్కాలికంగా నిలిచిపోయినప్పటికీ, అప్పటికే చేసిన తవ్వకాల వల్ల ట్రాఫిక్ సమస్య మరింత జటిలమైంది. పర్యావరణం, అభివృద్ధి మధ్య సమతుల్యత దెబ్బతినడం వల్లే ఈ అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు నగరానికి తూర్పు ద్వారమైన ఉప్పల్ లో కూడా పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. ఫ్లైఓవర్ పనుల నిమిత్తం నేటి నుంచే అక్కడ ట్రాఫిక్ ఆంక్షలు కఠినతరం చేశారు. వరంగల్ వైపు నుంచి వచ్చే వాహనాలను మళ్లించడంతో ఇటు ఎల్బీనగర్, అటు నాచారం వైపు ఉన్న రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. పశ్చిమ వైపు గచ్చిబౌలి, తూర్పు వైపు ఉప్పల్.. ఇలా రెండు వైపులా ఒకేసారి రోడ్లను మూసివేయడం అధికారుల ప్లానింగ్ లోపానికి నిదర్శనమని నగరవాసులు మండిపడుతున్నారు. నిర్మాణ పనులు ప్రారంభించే ముందు ట్రాఫిక్ మళ్లింపు కోసం ప్రత్యామ్నాయ రోడ్లను అభివృద్ధి చేయాలి. కానీ హైదరాబాద్‌లో రోడ్డు సగం తవ్విన తర్వాత గానీ ట్రాఫిక్ డైవర్షన్ల గురించి ఆలోచించడం లేదు. డ్రైనేజీ పైపులు, మెట్రో పిల్లర్లు, ఫ్లైఓవర్లు.. ఇలా అన్ని పనులు ఒకేసారి మొదలుపెట్టడం వల్ల జంక్షన్ల వద్ద గందరగోళం నెలకొంటోంది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈ తవ్వకాలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. గుంతలు పడిన రోడ్లు, అసంపూర్తి పనులు వర్షపు నీటితో నిండితే పరిస్థితి ఊహకందని విధంగా ఉంటుందని వాహనదారులు భయపడుతున్నారు.జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ , వాటర్ బోర్డు అధికారుల మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ఈ సమస్యకు మూల కారణమని స్పష్టమవుతోంది.

# నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ మీటింగ్




మల్కాజిగిరి,మే 21(ప్రజా కలం ప్రతినిధి)

నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్కాజిగిరి ఏసీపి యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో శక్తి నగర్ కాలనీలో కమిటీ మీటింగ్ జరిగింది.ఈ కార్యక్రమంలో సురక్ష ప్రోగ్రాం,సైబర్ క్రైమ్ పట్ల కాలనీవాసులకు, డ్రైవర్లకు,కేర్ టేకర్స్ కాలనీ వాసులకు అవగాహన కల్పించడం జరిగింది. సురక్ష లో ఎన్రోల్ చేయాల్సిందిగా తెలపడం తోపాటు ఎలా బాధ్యతగా ఉండాలో వివరించారు.ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్, ఎస్సై రమేష్,కాలనీ అధ్యక్షులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# కుర్రాళ్ల గుండెల్లో గుబులు



మిరాయ్ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన రితికా నాయక్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. నిజానికి ఈ సినిమాలో ఈమె పాత్రకు ఎలాంటి స్కోప్ లేకపోయినా.. హీరో పాత్రను వెనకుండి నడిపించి తన నటనతో, అందంతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా పాత్రకి స్కోప్ లేకపోయినా తన నటనతో సత్తా చాటిన ఈ ముద్దుగుమ్మ పేరు అప్పట్లో భారీగా మారుమ్రోగింది. రితికా నాయక్ అందానికి అభిమానులు ముగ్ధులయ్యారు. ఒకవైపు సాంప్రదాయంగా కనిపిస్తూనే ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఈ మధ్యకాలంలో ఇన్స్టాగ్రామ్ వేదికగా అందాలు ఆరబోస్తూ సందడి చేసింది. ఇక అందులో భాగంగానే తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది రితిక. ఇక అందులో భాగంగానే తాజాగా వైట్ కార్సెట్ డ్రెస్ ధరించి సోఫా మీద వయ్యారంగా కూర్చొని ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా ఈ ఫోటోలను చూస్తే ఆమె హుందాతనం, ఆత్మవిశ్వాసం, స్టార్ పవర్ కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కాటుక కళ్ళతో ఓరచూపుతో కుర్రాళ్ళ గుండెల్లో గుబులు పుట్టించింది రితికా నాయక్ అంటూ నెటిజన్స్ ఈమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక రితికా నాయక్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

# మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి మరో బ్యూటీ...



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, నటి-దర్శకురాలు మంజుల ఘట్టమనేని కూతురు జాన్వీ స్వరూప్ ఘట్టమనేని గుర్తున్నారా? తాజాగా ఈ యంగ్ బ్యూటీ కార్‌లో దిగిన కొన్ని అందమైన ఫోటోలను ఆమె తల్లి మంజుల సోషల్ మీడియాలో షేర్ చేశారు. లైట్ బ్లూ ట్యాంక్ టాప్, బ్లాక్ కార్గో ప్యాంట్స్‌తో క్యాజువల్ స్ట్రీట్ వేర్ లుక్‌లో జాన్వీ మెరిసిపోతోంది. ఈ ఫోటో షూట్ చూసిన నెటిజన్లు ఘట్టమనేని మూడో తరం వారసురాలు హీరోయిన్ మెటీరియల్ అంటూ తెగ పొగిడేస్తున్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఘట్టమనేని ఫ్యామిలీకి ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. లెజెండరీ నటుడు కృష్ణ గారి వారసత్వాన్ని మహేష్ బాబు సూపర్ స్టార్‌గా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పుడు అదే ఫ్యామిలీ నుండి మూడో తరం వెండితెరపై సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే రమేష్ బాబు కుమారుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేసాడు. త్వరలో అతని మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. వారితో పాటే మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్ కూడా హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడానికి గ్రాండ్‌గా ప్లాన్ చేసుకుంటోంది. జాన్వీకి కెమెరా ముందేమీ కొత్త కాదు. 2018 లో ఆమె తల్లి మంజుల ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన 'మనసుకు నచ్చింది' సినిమాలో జాన్వీ ఒక చిన్న పాత్రలో నటించింది. ఇక చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఆ సినిమాలో చాలా క్యూట్‌గా కనిపించి అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత ఒక ఫేమస్ జ్యువెలరీ బ్రాండ్‌కు సంబంధించిన యాడ్‌లో కూడా నటించి, అప్పుడే తనలోని గ్లామర్ యాంగిల్‌ను చూపించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కార్ ఫోటోలు: ఇక అసలు విషయానికి వస్తే.. తాజాగా జాన్వీ కార్‌లో ప్రయాణిస్తూ కొన్ని ఫోటోలు దిగింది. ఆ ఫోటోలను మంజుల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడంతో అవి క్షణాల్లో వైరల్ అయ్యాయి. చాలా సింపుల్‌గా, క్యాజువల్ డ్రస్‌లో ఉన్నా కూడా జాన్వీ లుక్స్ మాత్రం అదిరిపోయాయి. ఇక హీరోయిన్‌కు కావలసిన ఫీచర్స్ అన్నీ ఈ యంగ్ బ్యూటీలో పుష్కలంగా ఉన్నాయంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వెండితెరపై లీడ్ హీరోయిన్‌గా రాబోతోంది: ప్రస్తుతం జాన్వీ టాలీవుడ్‌లో లీడ్ హీరోయిన్‌గా అడుగు పెట్టడానికి అన్ని రకాలుగా సిద్ధమవుతోంది. నటనలో, డాన్స్‌లో శిక్షణ తీసుకుంటూ తన డెబ్యూ కోసం పక్కాగా ప్లాన్ చేసుకుంటోంది. ఘట్టమనేని ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఎలాగూ ఉంది, దానికి తోడు ఈమె గ్లామర్ కూడా తోడైతే టాలీవుడ్‌లో మరో స్టార్ హీరోయిన్ అవ్వడం ఖాయం అనిపిస్తోంది. మొత్తానికి మహేష్ బాబు మేనకోడలు జాన్వీ స్వరూప్ ఘట్టమనేని తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాలో మంచి హడావిడి చేస్తోంది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా గుర్తున్న ఆ చిన్నారి, ఇప్పుడు హీరోయిన్ స్థాయిలో మెరిసిపోతుండటంతో అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# మినీ స్కర్ట్ లో హీట్ పుట్టించిన కృతి సనన్!



బాలీవుడ్ బ్యూటీగా, సినీ ప్రేక్షకుల క్రష్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న కృతి సనన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో, నటనతో ఆకట్టుకుంటున్న ఈ చిన్నది ప్రస్తుతం బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తూ బిజీగా మారిపోయింది. అందులో భాగంగానే కాక్ టెయిల్ 2 సినిమాలో రష్మిక మందన్న తో పాటు మరో హీరోయిన్గా నటించిన ఈ ముద్దుగుమ్మ.. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటు సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయింది. అందులో భాగంగానే భిన్నమైన వస్త్రాలు ధరించి తన ఫ్యాషన్ లుక్ తో అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ ను కూడా ఈ విధంగా చేపట్టింది. అలా ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న కృతి సనన్ తాజాగా మినీ స్కర్ట్ ధరించి ఆకట్టుకుంది . వైట్ కలర్ స్లీవ్ లెస్ క్రాప్ టాప్ ధరించిన ఈమె దీనికి కాంబినేషన్లో ఫ్లవర్స్ తో డిజైన్ చేసిన మినీ స్కర్ట్ ధరించి హీట్ పుట్టిస్తోంది. ముఖ్యంగా ఫోటోలకు ఫోజులిచ్చిన తీరు, ఆమె చూపులకు అభిమానులు ఫిదా అవ్వడమే కాకుండా ఇప్పటివరకు ఈమె చేసిన ఫోటో గ్యాలరీలన్నింటికీ ఇది కాస్త భిన్నం అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. జుట్టును వేవ్స్ రూపంలో వదిలేసిన ఈమె సింపుల్ చైన్ తో నెక్ ను ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికి అయితే తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా మినీ స్కర్ట్ లో అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది కృతి సనన్. సినిమా సాంగ్ రిలీజ్ ఈవెంట్లో హొయలు.. విషయంలోకి వెళ్తే.. ఇటీవల కాక్ టెయిల్ 2 నుండి ఇటీవల "ఆగ్ తో కాఫీ లగ్నే వాలీ హై" అనే పాటను త్వరలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ మేరకు ఒక ఈవెంట్ నిర్వహించగా అందులో ఈ లుక్కులో దర్శనమిచ్చి ఆకట్టుకుంది.. పైగా ఈ ఫోటోలు ప్రస్తుతం ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేయడంతో అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. 2012లో విడుదలై బాలీవుడ్లో మంచి ప్రేక్షక ఆదరణ పొందిన కాక్ టెయిల్ చిత్రానికి సీక్వెల్ గా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. షాహిద్ కపూర్ హీరోగా వస్తున్న ఈ చిత్రంలో కృతి సనన్ తో పాటు రష్మిక మందన్న కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. హోమి అడజానియా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా స్నేహం, ప్రేమ, ఆధునిక సంబంధాల భావోద్వేగాల కలయికలో జూన్ 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అటు ముంబైలో వరుస ప్రమోషనల్ కార్యక్రమాలను చేపడుతూ సినిమాను ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు చిత్ర బృందం.

# సన్‌సెట్ డ్రెస్‌లో రెబా మోనికా లుక్..గ్లామర్ డబుల్ డోస్!



సౌత్ ఇండస్ట్రీలో మలయాళ, తమిళ, తెలుగు సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బ్యూటిఫుల్ హీరోయిన్ రెబా మోనికా జాన్. సోషల్ మీడియాలో ఎప్పుడూ తన స్టైలిష్ అండ్ ట్రెండీ ఫోటోషూట్లతో సందడి చేసే ఈ ముద్దుగుమ్మ, తాజాగా ఇన్స్టాగ్రామ్‌లో పెట్టిన కొన్ని అందమైన పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఫుకెట్ బీచ్‌లో సన్‌సెట్ వేళ ఆమె దిగిన ఈ ఫోటోలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రేజీ ఫోటోషూట్ విశేషాలు మీకోసం.. ప్రస్తుతం థాయిలాండ్‌లోని ఫుకెట్ దీవుల్లో హాలీడే ఎంజాయ్ చేస్తోంది రెబా మోనికా జాన్. అక్కడ సూర్యాస్తమయం సమయంలో సముద్రపు ఒడ్డున ప్రశాంతంగా నడుస్తూ దిగిన కొన్ని బ్యూటిఫుల్ పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక సూర్యాస్తమయాన్ని ఆస్వాదించేందుకు సన్‌సెట్‌కే మ్యాచ్ అయ్యేలా డ్రెస్ వేసుకున్నా అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఫోటోషూట్‌లో రెబా వేసుకున్న డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె 'అలెక్సిస్ ఎస్తే' బ్రాండ్‌కు చెందిన పొడవైన ఫ్లోయింగ్ డ్రెస్ ధరించింది. ఇక సూర్యాస్తమయం వేళ ఆకాశంలో కనిపించే రంగులను తలపించేలా ఉన్న 'సన్‌సెట్ టై-డై ప్రింట్' డిజైన్ ఆ వాతావరణానికి పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. గాల్లో తేలుతున్న ఆ డ్రెస్‌లో రెబా ఒక దేవకన్యలా కనిపిస్తోంది. ఈ అందమైన ఫోటోలతో పాటు రెబా మోనికా జాన్ తన పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన ఒక హ్యాపీ న్యూస్‌ను కూడా షేర్ చేసింది. త్వరలోనే తను, తన భర్త జోమోన్ జోసెఫ్ మొదటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు ప్రకటించింది. తమ కుటుంబం ఇద్దరి నుండి ముగ్గురు కాబోతోందంటూ ఎమోషనల్ ప్రెగ్నెన్సీ ఫోటోలను నెట్టింట పంచుకుంది. ఇక ఈ బ్యూటిఫుల్ బ్లెస్సింగ్ ఇచ్చినందుకు దేవుడికి థాంక్స్ చెబుతూ అందరి ప్రేమాశీస్సులు కావాలని కోరింది.




# కావాలని చేయను.. కథే నడిపిస్తుంది!

భావోద్వేగపూరిత ప్రేమకథలను, మనుషుల మధ్య ఉండే మానసిక సంఘర్షణలను వెండితెరపై ఆవిష్కరించడంలో దర్శకుడు ఇంతియాజ్ అలీది ప్రత్యేక శైలి. జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ వంటి క్లాసిక్ లవ్ స్టోరీస్ అందించిన అలీ రాక్‌స్టార్, తమాషా, హైవే, అమర్ సింగ్ చమ్కీలా వంటి చిత్రాలలోనూ హృదయ విదారక అర్ధాంతరంగా ముగిసిపోయే ముగింపులను చూపించారు. ఈ నేపథ్యంలో తన చిత్రాలలో తరచూ కనిపించే ఈ ట్రాజిక్ ఎండింగ్స్‌పై ఇంతియాజ్ అలీ తాజాగా స్పందించారు. ఇలాంటి ముగింపులేవి తాను కావాలని ప్లాన్ చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



నేను కావాలని అలా చేయను. అది కథా గమనంలో సహజంగానే జరిగిపోతుంది. మన వృత్తిలో మనం చేసే చాలా పనులు ముందుగా ప్లాన్ చేసినవి కావు. నేను రాసే స్క్రిప్టులు లేదా తీసుకునే నిర్ణయాలు కేవలం నా మేధస్సు తో మాత్రమే గైడ్ చేయబడవు. ఆ కథలే నన్ను నడిపిస్తున్నట్లు అవే రాయబడుతున్నట్లు నాకు అనిపిస్తుంది అని ఇంతియాజ్ స్పష్టం చేశారు. ఇంతియాజ్ అలీ సినిమాల్లోని పాత్రలు చాలా సహజంగా ఉంటాయి. మన పక్కన ఉండే వ్యక్తుల లాగే కనిపిస్తాయి. అందుకే ఆ పాత్రలకు ఎదురయ్యే కష్టాలు, వారి జీవితాల్లోని ముగింపులు ప్రేక్షకులను తీవ్రంగా వెంటాడుతుంటాయి. రాక్‌స్టార్-లో హీరో జోర్డాన్ ఆవేదన, చమ్కీలా లోని విషాదకర నిజ జీవిత సంఘటనలు ఇందుకు నిదర్శనం. ఒక దర్శకుడిగా కథ చెప్పేటప్పుడు కమర్షియల్ హంగుల కోసం బలవంతంగా హ్యాపీ ఎండింగ్ ఇస్తే ఆ కథకు ఉండే ప్రాణమే పోతుందని అందుకే కథ ఏ ముగింపును కోరుకుంటే దానినే తాను తెరపై చూపిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మ్యూజిక్ లెజెండ్ రెహమాన్ కూడా కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాము ఎప్పుడూ ఒక ఫార్ములాను నమ్ముకుని కూర్చోమని, కథ, దర్శకుడి విజన్ ఆధారంగానే లోతుల్లోకి వెళ్లి సరికొత్త ట్యూన్స్‌ను, లిరిక్స్‌ను రాబడతామని చెప్పారు.

# హర్షగూడ గ్రామంలో నీటి కష్టాలను పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు



- సింగిల్ ఫేస్ మోటార్లు తీసుకెళ్లి నెల రోజులు అవుతున్నా పత్తలేని జిహెచ్ఎంసి అధికారులు
-హర్షగూడ గ్రామ ప్రజలు నీటి ఇబ్బంది పడుతున్న కనికరం లేని జిహెచ్ఎంసి అధికారులు
-హర్షగూడ గ్రామంలో వెంటనే సింగల్ ఫేస్ మోటార్లు బిగించి వాటర్ సమస్య లేకుండా చేయాలి
- గ్రామంలో వాటర్ సమస్య లేకుండా చేయాలి -హర్షగూడ బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్

మహేశ్వరం మే 21,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మంఖల్ జిహెచ్ఎంసి పరిధి హర్షగూడ గ్రామంలో వేసవికాలంలో మండుటెండలో నీటికి ఇబ్బంది పడుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడం లేదని హర్షగూడ బిజెపి సీనియర్ నాయకులు రవి నాయక్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలరోజుల కిందట ప్రభుత్వం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ బోర్లు రిపేరు చేయిస్తామని తీసుకెళ్లిన జిహెచ్ఎంసి అధికారులు నెల రోజులు దాటుతున్న ఇప్పటివరకు బోర్లు రిపేర్ చేయించి తీసుకొచ్చి ఫిటింగ్ చేయలేదని వాటర్ లేక ఎండాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న జిహెచ్ఎంసి అధికారులకు కనికరం లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నెలరోజుల నుండి వాటర్ లేకుండా ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు కనీసం జిహెచ్ఎంసి అధికారులు అర్థం చేసుకోకపోవడం బాధాకరంగా ఉందని ఆయన అన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని కనీసం వాటర్ సమస్య కూడా జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జిహెచ్ఎంసి అధికారులు కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రవి నాయక్ హెచ్చరించారు. అధికారులు నిద్రపోతున్నారా లేక ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రో వ్యక్తం చేస్తూ నెలరోజుల నుండి అధికారులు వాటర్ సమస్యను పరిష్కారం చేయకపోతే అనేక సమస్యలను ఎలా పరిష్కారం చేస్తారని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి మారిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పట్టించుకునే నాధుడే లేకున్నా పోయాడని మున్సిపల్ ఉన్నప్పుడు కనీసం కౌన్సిలర్ ని అక్కడ ఉన్న అధికారులను అడిగి పనిచేయుచుకునే పరిస్థితి ఉండేది ఇప్పుడు అక్కడ అధికారులు లేరు ఎవరిని అడగాలో తెలియదు శంషాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అడిగే పరిస్థితుల ప్రజలు అడగలేని పరిస్థితి ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని రవి నాయక్ కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమం..

## అన్ని రకాల పెన్షన్ దారులు ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

### డబల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్..

గజ్వేల్:21 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

పెన్షన్ దారులలో అనర్హులను ఏరు వేయుటకు ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ లలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వము నుండి లబ్ధి పొందే అన్ని రకాల పెన్షన్ దారులు తప్పనిసరిగా ఫేస్ రికగ్నిషన్ చేయించుకోవాలని డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు సూచించారు.ఈ పేస్ రికగ్నిషన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్న పెన్షన్ దారులలో అనర్హులను ప్రభుత్వం ఏరువేస్తుందని అర్హులకు మాత్రమే పెన్షన్ లభిస్తుందని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు అందజేసినందుకు మున్సిపల్ సిబ్బందికి డబల్ బెడ్ రూమ్ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ సభ్యులు ప్రజలు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ చికిత్సతో పార్కిన్సన్స్ నియంత్రణ-మెడికవర్ వైద్యులు



సికింద్రాబాద్, 21 మే:ప్రజా కలం ప్రతినిధి

భారతదేశంలో పార్కిన్సన్స్ వ్యాధి వేగంగా పెరుగుతుదని సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. న్యూరోలాజికల్ వ్యాధుల్లో ప్రమాదకరంగా మారుతోందని న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ దూసా వెల్లడించారు. 60 సంవత్సరాల పైబడిన వారిలో ఈ వ్యాధి అధికంగా కనిపిస్తోందని, దీనిని ఆలస్యంగా గుర్తించడం వల్ల రోగులు స్వతంత్ర జీవనాన్ని కోల్పోతున్నారని వైద్యులు స్పష్టం చేశారు.మెదడులో డోపమైన్ ఉత్పత్తి చేసే కణాలు క్రమంగా దెబ్బతినడం వల్ల ఈ వ్యాధి వస్తుందని నిపుణులు వివరించారు. ఈ కారణంగా చేతులు వణకడం,కాళ్లు గట్టి పడటం,నడకలో అస్థిరత, శరీర కదలికలు మందగించడం, తరచూ పడిపోవడం, మాట్లాడడంలో, రోజువారీ పనుల్లో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.వ్యాధి ముదిరే కొద్దీ రోగులు పూర్తిగా ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ప్రారంభ దశల్లో గుర్తిస్తే మందులతో నియంత్రించవచ్చని సూచించారు. అయితే అడ్వాన్స్డ్ దశలో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (ఐడీూ) వంటి ఆధునిక చికిత్సలు రోగులకు గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తాయని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగిస్తున్న ఈ చికిత్సలో మెదడులోని ప్రత్యేక భాగాల్లో ఎలక్ట్రోడ్స్ అమర్చి కదలికలను నియంత్రించే విధంగా శస్త్రచికిత్స అంది స్తున్నట్లు వివరించారు.డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ పార్కిన్సన్స్‌కు పూర్తి నివారణ కాకపోయినా, రోగుల్లో వణుకు, కండరాల గట్టితనం, కదలికల సమస్యలను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. దీని వల్ల రోగులు తిరిగి సాధారణ జీవితానికి చేరుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాకు చెందిన 63 ఏళ్ల రాకేష్‌కు మెడికవర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా డీబీఎస్ శస్త్రచికిత్స నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన కదలికలు, నడక, శారీరక స్థిరత్వంలో స్పష్టమైన మెరుగుదల కనిపించిందని తెలిపారు.ఈ క్లిష్టమైన చికిత్సను డాక్టర్ శ్రీనివాస్ దూసా, డాక్టర్ రమేష్ శిఖాకొల్లి, డాక్టర్ రోహిత్ రమేష్, డాక్టర్ వికాస్ అగర్వాల్, డాక్టర్ సుధీర్ మల్టీ డిసిప్లినరీ న్యూరో సైన్సెస్ బృందం విజయవంతంగా నిర్వహించినట్లు స్పష్టం చేశారు. వీరికి న్యూరో అనస్థీషియా, ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్, క్రిటికల్ కేర్, నర్సింగ్ బృందాలు కూడా కీలక సహకారాన్ని అందించాయి. పార్కిన్సన్స్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, క్రమం తప్పకుండా వైద్య పర్యవేక్షణలో ఉండటం, ఫిజియోథెరపీ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా రోగులు ఎక్కువకాలం చురుకుగా జీవించవచ్చని మెడికవర్ నిపుణులు సూచించారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చిట్యాల శ్వేత బాధ్యతల స్వీకారం.

సిద్దిపేట ప్రజాకలం మే 21.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను నియమించగా, కమిషన్ సభ్యురాలిగా చిట్యాల శ్వేతను నియమించారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన చిట్యాల శ్వేతకు స్వచ్ఛ భారత్ పితామహుడు



గాడ్గే బాబా చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించినట్లు బీసీఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, రిటైర్డ్ ఏసీపీ తుమ్మలపల్లి నారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి పదవులు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి కోసం భూస్వాములపై పోరాడిన చాకలి ఐలమ్మ కుటుంబానికి చెందిన చిట్యాల శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. అలాగే మలిదశ తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మకు కూడా మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించడం ద్వారా ఉద్యమకారులను గౌరవించినట్టయిందన్నారు. ఇలాంటి ఉద్యమకారులకు పదవులు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం చిట్యాల శ్వేత మరింత కృషి చేసి మహిళా సాధికారతకు తోడ్పడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మహిళా కమిషన్‌లో ఆమె కీలక బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారం సత్యం, సుద్దాల రాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# టెలికాం విప్లవం, కంప్యూటరీకరణకు రాజీవ్ గాంధీ నాంది- శ్రీగణేష్

కంటోన్మెంట్: మే 21: ప్రజా కలం ప్రతినిధి

భారతదేశంలో టెలికాం విప్లవానికి, కంప్యూటరీకరణకు పునాది వేసి, 21వ శతాబ్దపు ఆధునిక భారతానికి దిశానిర్దేశం చేసిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే శ్రీగణేష్ కొనియాడారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బాలంరాయి చౌరస్తాలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పంచాయతీరాజ్




వ్యవస్థను బలోపేతం చేయడంతో గ్రామాలకు నిజమైన అధికారాలు అందించిన గొప్ప సంస్కర్త ఆయని గుర్తు చేశారు.దేశ ప్రజాస్వామ్యంలో యువత పాత్రను పెంచేందుకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని స్పష్టం చేశారు. ఆయన కలలుగన్న సాంకేతిక, స్వశక్తి భారత నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ముందుకు సాగాలని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలి

## -- పంజాల అశోక్ గౌడ్

### ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

గజ్వేల్:21 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి)

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు గజ్వేల్ లో స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలను త్వరితగతిన పూర్తి చేయాలని తరుగు తేమ లేకుండా కొనుగోలు చేయాలని రైతులకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని,డిమాండ్ చేస్తూ కొన్ని గ్రామాలలో లారీలు అందుబాటులో లేకపోవడం వలన రైతులు తమసొంత టక్టర్లపై వడ్లను తీసుకెళ్తున్నారు రైతులకు ఇబ్బంది అవుతుంది కావున ఎక్కువ మొత్తంలో లారీలను సమకూర్చాలని డిమాండ్ చేయడం జరిగింది.రైతులకు ఏ ఇబ్బంది కలిగిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంజరి రాజు మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు బినమైన ప్రభాకర్ శాతం స్వామి మండల నాయకులు వెంకటేష్ గౌడ గణపతి శివ ప్రసాద్ అనిల్ నవీన్ నరసింహారెడ్డి నరేష్ గౌడ్ కరుణాకర్ ప్రభాకర్ నరేష్ మల్లేశం రాజు స్వామి మహేందర్ వెంకటేష్ నాని సాయి ప్రసాద్ నర్సింలు లక్ష్మీ ప్రసాద తదితరులు పాల్గొన్నారు



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

## జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి మే 21:( ప్రజా కలం):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, ప్రభుత్వం కేటాయించిన నిధుల సమాచారం,జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, సాధించిన పురోగతిని ప్రజలకు వివరించేలా ఆయా శాఖల అధికారులు తదితర అంశాలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో సిద్ధం చేయాలని



అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా అధికారులు సమన్వయంతో బాధ్యతలు నిర్వర్తించాలని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు, జడ్పీ సీఈవో, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు."జై కాంగ్రెస్ -- జై రాజీవ్ గాంధీ" అంటూ నినాదాలు చేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల ఏఎంసీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాదాసు వాసవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, మైనార్టీ విభాగం, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్పర్సన్, సొసైటీ చైర్మన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి,



స్థానిక సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్క్ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రంలోనే రైతులు తమ పంటను విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న క్వింటాలుకు రూ. 3699 గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఎకరాకు కేవలం 10 క్వింటాళ్ల చొప్పున మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మధ్య దళారులకు జొన్న పంటను విక్రయించి మోసపోవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిబాబా, మండల వ్యవసాయ అధికారిణి శోభ, ఏఈఓ ముఖిద్, ఏఎంసీ, సొసైటీ ల పాలకవర్గ సభ్యులు, సొసైటీ సీఈఓ విశ్వనాథం, సిబ్బంది మల్లేష్, కృష్ణ, సత్యనారాయణ, ప్రభుదాసు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

### నివాళులర్పించిన వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

మేడిపల్లి మే 21(ప్రజాకలం న్యూస్)

భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు గురు గురువారం బోడుప్పల్లో ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,డాక్టర్ రాపోలు రాములు, మాజీ మేయర్ తోటకూర అజయ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు , యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన సేవ కార్యక్రమాలు, ప్రజాసంక్షేమ పథకాలను స్మరించుకున్నారు.






# ట్యాంక్ శుద్ధి చేసిన సర్పంచ్ కాలే గణేష్

## -నిత్యం ప్రజల మధ్యలోనే సర్పంచ్

## -చర్ల పటేల్ గూడా ప్రజల మన్ననలు పొందుతున్న సర్పంచ్




**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, మే 22 :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని చర్ల పటేల్ గూడా గ్రామ సర్పంచ్ కాలే గణేష్ గురువారం గ్రామానికి మంచినీటిని సరఫరా చేసే ట్యాంక్ ను కార్మికులతో కలిసి తాను ఒక కార్మికరుడిగా మంచి నీటి ట్యాంకు శుద్ధి చేశారు.ఎప్పుడు ప్రజల్లోనే ఉండటం, ప్రతి ఒక్కరి సమస్యలను అడిగి ఎప్పటికప్పుడు తీర్చడం ఆయన సొంతమని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ కాలే గణేష్ గతంలో ట్రాక్టర్ డ్రైవర్ గా తన ప్రస్థానం మొదలైందని అంచెలంచెలుగా ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ అయ్యానని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలనేదే తన కోరిక అని అన్నారు. తన చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఇలాంటి సర్పంచిని చూసి చాలామంది నేర్చుకోవాలని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇలాంటి గొప్ప మనసున్న వ్యక్తి చెర్ల పటేల్ గూడ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం గ్రామస్తులకు ఎంతో గర్వకారణం అని గ్రామ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి గ్రామానికి రావలసిన నిధులు త్వరితగతిన విడుదల చేస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని సర్పంచ్ కాలే గణేష్ ఈ సందర్భంగా అన్నారు.



## దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ-తుంగతుర్తి రవి

### రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మేడిపల్లి మే 21(ప్రజాకలం న్యూస్)**

భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కొనియాడారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు, మహిళా నాయకులు,యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తుంగతుర్తి రవి గారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ గారు. నేడు మనం వాడుతున్న టెలికాం, సమాచార సాంకేతిక విప్లవానికి (IT Revolution) ఆయనే పునాది వేశారని.పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిపి, గ్రామాలకు నేరుగా నిధులు అందేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిదేనని కొనియాడారు.

రాజీవ్ గాంధీ గారి ఆశయాలను, ఆయన దేశానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత మరియు కాంగ్రెస్ కార్యకర్తలు దేశాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నడుస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జంగచారి, భాస్కర్,రంజిత్ కుమార్ రెడ్డి,కవిడె కుమార్,మోహన్ కుమార్, అడ్వకేట్ నాగరాజు,మహ్మద్ మజర్,బర్రె నాగరాజు,సోమయ్య, శరత్ గౌడ్, కపిల్,మహిళా అధ్యక్షురాలు చీచీఖ దుర్గా, పరమేశ్వరి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ ధరఖాస్తులు ఆహ్వానం

### - ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత

భూదాన్ పోచంపల్లి మే 21 ( ప్రజా కలం )



తెలంగాణ సాంఘీక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో ప్రఖ్యాత AFCAT, NDA (UPSC) లాంటి కోర్స్ లకు అనుబజ్ఞులైన ట్రైనర్స్/ ప్యాకల్టీ కావలెను అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామం నిజం కళాశాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఉన్నతమైన కోర్సులకు అనుభవజ్ఞులైన ట్రైనర్లు కావాలని అన్నారు. సబ్జెక్టులు , రీజనింగ్, ఆప్టిట్యూడ్,ఇంగ్లీష్ ,జనరల్ స్టడీస్ ( ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలాజీ, గీక్, CA),అర్హులైన ఇంగ్లీష్ బోధనలో అనుభవం వున్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అన్నారు. ఈ నెల 22.05.2026 నుండి 05.06.2026 వరకు అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలు, బయో డాటా ఫామ్ లతో కళాశాలలో హాజరుకావాలని సూచించారు.

## పోలీసులు అదుపులో చైన్ స్నాచర్

### 30 గ్రాముల బంగారం స్వాధీనం

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, మే 22 ( ప్రజా కలం ):

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన హరిచంద్ర ప్రసాద్ (19)ని గురువారం అధికారులకు చిక్కాడు. ఆగపల్లి జాతీయ రహదారి వద్ద తనిఖీల్లో నిందితుడు అనుమానాస్పదంగా వ్యవహరించడంతో ఆదుపులోకి తీసుకొని విచారించగా దొంగలించిన 30 గ్రాముల బంగారు పూసలతాడు లభించిందని పోలీసులు తెలిపారు. నిందితుడు నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందిన వాడుగా తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మధు తెలిపారు.

## హత్నూరలో ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్.

### - డి.సి.ఓ, హత్నూర ఎంపీడీవో, ఏపీఎంలకు షోకాజ్ నోటీసులు జారీ.

### -ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిక.

సంగారెడ్డి, ప్రతినిధి మే 21 (ప్రజా కలం):

హత్నూర మండలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చోటుచేసుకున్న నిర్లక్ష్యం, సమన్వయ లోపాలు, పర్యవేక్షణలో వైఫల్యాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, హత్నూర ఎంపీడీవో బి.శంకర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజశేఖర్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.



హత్నూర మండలంలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు సంతృప్తికరంగా నిర్వహించబడటం లేదని గుర్తించామని, కొనుగోలు కేంద్రాల వద్ద పర్యవేక్షణ, మానిటరింగ్, సమన్వయంలో తీవ్ర లోపాలు ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యాలు చోటుచేసుకోవడం, సంబంధిత శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయం లోపించడం వల్ల కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మూడు రోజుల లోగా తమ వివరణ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతులు, టిఆర్ఎస్,సిపిఎం నాయకులు ఆగ్రహం

## - భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో -గంటన్నరకు పైగా నిలిచిన వాహనాలు.

వలిగొండ మే 21 ప్రజాకలం:

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, టిఆర్ఎస్,సిపిఎం నాయకులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రభుత్వం, అధికారుల,నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ధాన్యం కొనుగోలు చేయాలని,టిఆర్ఎస్,సిపిఎం నాయకులు,రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వగ్రామమైన వలిగొండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు.ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై ధ్వజమెత్తారు.లారీలు పంపకుండా,ధాన్యాన్ని మిల్లులకు తరలించకుండా కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచడంతో,బస్తాలు చెదలు పడుతున్నాయని,ఆవేదన వ్యక్తం చేశారు.నెల రోజుల క్రితం కేంద్రంలో ధాన్యం అరబోసి నిరీక్షిస్తున్నామని వారు వాపోయారు.వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోయే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.చేతగాని ప్రభుత్వం దిగిపోవాలని,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇప్పటికైనా జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు,స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసారన్నారు. ఆరుగాలం కష్ట పడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే,ధాన్యాన్ని కొనే నాధుడే కరువయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయని, కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు.ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,లేని



పక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ దశరథ,ఎస్ఐ యుగంధర్ గౌడ్,లు అక్కడికి చేరుకొని రైతులతో,టిఆర్ఎస్,సీపీఎం, నాయకులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలను పంపించి కొనుగోళ్లను వేగవంతం చేస్తామని,హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గంటన్నరుకు పైగా జరిగిన ఆందోళనలో భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, సిపిఎం,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుల ప్రాణాలు పోతున్నా..

# పంటలు కొనరా..?



- పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దు నిద్ర
- సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తూ కేటీఆర్ లేఖ

హైదరాబాద్, మే 21 (ప్రజాకలం) :

పంట కొనుగోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణా లు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగో లు కేంద్రాల్లో కుప్పకూలుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుం టున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగమేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు.

**కేటీఆర్ రాసిన లేఖ యథాతథంగా..**

'తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్ల పాటు కొండంత ధైర్యంతో బతికిన అన్నదాత ఇవాళ ఆత్మవిశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డాడు. ఆరు దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయని సంబరంగా సాగుచేసుకుంటున్న రైతు నోట్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మట్టి కొట్టింది. రైతుకు రక్షణగా కేసీఆర్ గారు అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.

ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు.మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. పెట్టుబడి సాయాన్ని వరుసగా నాలుగు సార్లు ఎగ్గొట్టినా, యూరియా కష్టాల పాలుజేసినా రైతులు అన్నింటినీ దిగమింగి పండించిన ఏ పంటను మీ ప్రభుత్వం కొనుగోలు చేసిన పాపాన పోలేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. అయినా కనీసం ఒక్కసారైనా మీరు ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూసిన దాఖలా లేదు.అందుకే రైతులు మరో మార్గం కనిపించక, ఇంతకాలం కంటిపాపలా పెంచుకున్న పంటను తమ చేతులతోనే తగల బెట్టుకుంటున్నారు. ఇవాళ తెలంగాణలోని రోడ్లపై కాలిబూడిదవుతున్న ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. గత రెండు నెలలుగా రాష్ట్రంలో నిరసనలో పాల్గొనని రైతు లేడు, రాస్తారోకో జరగని రహదారి లేదు. ఈ 30 నెలల్లోనే సమైక్యరాష్ట్రం నాటి సకల కష్టాల్లో మళ్లీ రైతులను ముంచెత్తారు. ఇన్నాళ్లు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చారు. కష్టాల్లో కొట్టమిట్టాడుతున్న తెలంగాణ రైతుల కన్నీళ్లతో ఖాళీగా ఉన్న రిజర్వాయర్లు నిండేలా ఉన్నాయి. పగలూ రాత్రి ప్రజాసంపదను దోచుకోవడంపై తప్ప పరిపాలనపై మీకు కనీస పట్టులేకపోవడం అన్నదాతకు శాపంగా మారింది. విలువైన భూ ములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉ త్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. రోడ్లపై జరుగుతున్న నిరసనలనుంచి తప్పించుకునేందుకు, మీ మంత్రులు హెలికాప్టర్ లో షికార్లు కొడుతున్నారు. చివరికి మీ సొంత నియోజకవర్గం కొడంగల్ లో కూడా రైతులు రోడ్డెక్కి దుమ్మెత్తి పోసే దుస్థితి వచ్చిందంటే, సాగు ఎంతటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుందో అర్థం చేసుకోవచ్చు.వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. ఇక అడపా దడపా చేసే కొనుగోళ్లలోనూ ఒక్కోచోట 10 కిలోలకు పైగా తరుగుతీస్తే ఇక రైతులకు మిగిలేదేంటో మీరే సమాధానం చెప్పాలి. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే ముఖం మీ సర్కారుకు ఎలాగూ లేదని ఇప్పటికే తేలిపోయింది. చివరికి పంట కొనుగోలు కూడా చేయడం చేతకాకపోతే రాష్ట్రంలోని 60 లక్షల మంది రైతులకు మీరు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయండి. అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ గారి హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కరోనా కష్టకాలంలోనూ రైతు కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకూ కొని రైతుల్లో అచెంచలమైన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలా పండుగలా సాగిన వ్యవసాయంపై మీరు పగబట్టి రైతులకు చేసిన ద్రోహం అందరికీ అర్థమైపోయింది. రైతులు తమ పంటకు నిప్పు పెట్టుకుంటున్నా మొద్దునిద్ర వీడని ముఖ్యమంత్రిని చూసి యావత్ రైతాంగం శాపనార్థాలు పెడుతోంది. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం. అనేక చోట్ల చెడగొట్టు వానలు పడి కళ్లముందే పంట కొట్టుకుపోతున్నా కాపాడుకోలేని నిస్సహాయ స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.బీఆర్ఎస్ హయాంలో సంబురంగా సాగిన సాగును కష్టాల కడలిలో ముంచెత్తిన మీ పాపానికి ఇప్పటికే వెయ్యి మందికి పైగా రైతులు ఆత్మహత్యల పాలయ్యారు. రైతుల ఆర్తనాదాలు ఏమాత్రం వినిపించుకునే తీరిక లేని మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి. మొత్తంగానే వ్యవసాయాన్ని పాతాళంలోకి నెట్టిన మీ దద్దమ్మ పాలనపై ఇప్పటికే రైతుల్లో తిరుగుబాటు మొదలైంది. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండి. వేలాది కొనుగోలు కేంద్రాల్లో గుట్టలుగా పేరుకుపోయిన ప్రతి పంటను కొని వెంటనే రైతుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించండి. అలాగే మీరు చేసిన పాపాలకు ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద కన్నుమూసిన రైతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించండి.



# ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ

- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.
- విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు .
- అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
- టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి మే 21 (ప్రజా కలం): భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నివాళు లు అర్పించారు.

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కులో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, యువతకు అవకాశాలు కల్పించడంలో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేయడంలో రాజీవ్ గాంధీ చేసిన. కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి లో నిర్మలా జగ్గారెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, సి డి సి చైర్మన్ గడిలా రామ్ రెడ్డి,సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కూన సంతోష్, ప్రభు గౌడ్ , కౌన్సిలర్లు తోపాజి వీణ హరీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకులాలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలి: మంత్రి పొన్నం ప్రభాకర్.

- సమగ్ర విద్యాబోధనతో రాష్ట్రంలో అగ్రగామిగా నిలవాలి.
- 8వ తరగతి నుంచే నీట్, ఎంసెట్ కోచింగ్ ఇవ్వాలి.
- పదో తరగతి విద్యార్థులకు నేరుగా ఇంటర్ అడ్మిషన్లు కల్పించాలి.
- 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలకు అభినందనలు.





సిద్దిపేట ప్రజాకలం మే 21.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను నియమించగా, కమిషన్ సభ్యురాలిగా చిట్యాల శ్వేతను నియమించారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన చిట్యాల శ్వేతకు స్వచ్ఛ భారత్ పితామహుడు గాడ్గే బాబా చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించినట్లు బీసీఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, రిటైర్డ్ ఏసీపీ తుమ్మలపల్లి నారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి పదవులు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి కోసం భూస్వాములపై పోరాడిన చాకలి ఐలమ్మ కుటుంబానికి చెందిన చిట్యాల శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. అలాగే మలిదశ తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మకు కూడా మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించడం ద్వారా ఉ ద్యమకారులను గౌరవించినట్టయిందన్నారు. ఇలాంటి ఉద్యమకారులకు పదవులు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం చిట్యాల శ్వేత మరింత కృషి చేసి మహిళా సాధికారతకు తోడ్పడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మహిళా కమిషన్‌లో ఆమె కీలక బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారం సత్యం, సుద్దాల రాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి మే 21( ప్రజా కలం):

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన వివిధ దశలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితాను పరిశీలించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు తక్షణమే అన్ని నియోజకవర్గాలలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన వివిధ దశల షెడ్యూల్ వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి తహసిల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు సీఎం సహాయనిధి: కోనాపూర్‌లో చెక్కులు పంపిణీ.

సిద్దిపేట ప్రజాకలం మే 21:

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పేద మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు భరోసాగా నిలుస్తోందని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తెలిపారు. గురువారం కోనాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. సూరంపల్లి లింగవ్వకు రూ.45,000, ఎర్ర రాంబాబుకు రూ.27,500 విలువైన చెక్కులు అందజేశారు. గణేష్ పంచమి ప్రజలను ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, వార్డు సభ్యుడు పంచమి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013 Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com